



కరీంనగర్ బ్యూరో ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లాలో వెలుగు చూసిన ఈ ఉదంతం ప్రభుత్వ యంత్రాంగంలో జరుగుతున్న లోపాలకు అద్దం పడుతోంది. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి,నిబంధనలను తుంగలో తొక్కి ఎనిమిదేళ్ల పాటు అదనంగా సర్వీసులో కొన సాగడం గమనార్హం. ఎంతో బాధ్యతతో ఉద్యోగం చేయాల్సి ఉన్నప్పటికీ కాసుల కోసం ఓ ప్రభుత్వ ఉద్యోగి కక్కుర్తి పడ్డాడు.. జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న సదరు ప్రభుత్వ ఉద్యోగి నకిలీ పుట్టిన తేదీతో చేసిన భారీ కుంభకోణం వెలుగు చూసింది. సదరు ఉద్యోగి తన పుట్టిన తేదీని తారుమారు(ఫోర్జరీ) చేసి,ఏకంగా 8 ఏళ్ల పాటు అదనంగా సర్వీసులో కొనసాగుతూ కోటి రూపాయలకు పైగా ప్రభుత్వ ధనాన్ని జీతంగా పొందినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. ఈ విషయంపై వార్త అందిస్తున్న ప్రత్యేక కథనం..



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

సోమవారం 23, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు

# ఎంక్వైరీ షురూ..!

2లో

## చర్యలు ఎప్పుడూ..?

### రిటైర్మెంట్ వరకు కాలయాపన..? చక్రం తిప్పుతున్న అధికారులు..?

కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త: "వడ్డించేవాడు మనవాడైతే.. ఎక్కడున్నా ముక్క దక్కుతుంది" అన్న సామెత..ఆ ప్రభుత్వ శాఖలో అక్షరాలా నిజమవుతోందనే చెప్పుకోవచ్చు.తప్పు చేసిన వారిని బోనులో నిలబెట్టాల్సిన అధికారులే..ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగికి రక్షణ కవచంలా మారుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నకిలీ పుట్టిన తేదీతో ఏకంగా ఎనిమిదేళ్ల పాటు అదనంగా సర్వీసులో కొనసాగి, ప్రభుత్వ ఖజానాకు కోటి రూపాయలకు పైగా గండి కొట్టిన వైనం ప్రస్తుతం జిల్లాలో సంచలనంగా మారింది..ఈ విషయాన్ని శుక్రవారం వార్త దినపత్రిక ప్రచురించిన విషయం పాఠకులకు విదితమే..

## సింగరేణిలో గుర్తింపు ఎప్పుడు..?

### రెండేళ్లు గడిచినా చడీచప్పుడు కరువు!



గోదావరిఖని ,ప్రభాతవార్త: బొగ్గు బెల్టులో కార్మిక రాజకీయాలకు అద్దం పట్టే సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ గుర్తింపు సంఘం ఎన్నికలు 2023 డిసెంబర్ 27న ఘనంగా జరిగాయి. 94.20 శాతం పోలింగ్‌తో కార్మికులు తమ అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించారు. అయితే ఎన్నికలు ముగిసి రెండేళ్లు సమీపిస్తున్నా గుర్తింపు ప్రక్రియ, అమలు అంశాలపై చడీచప్పుడు లేకపోవడం కార్మిక వర్గాల్లో చర్చనీయాంశమైంది."గుర్తింపు ఎప్పుడు?" అనే ప్రశ్నకు సమాధానం కోసం యూనియన్లు, కార్మికులు ఎదురు చూస్తున్నారు.

2లో

## మావోయిస్టు అగ్రనేత మల్లా రాజిరెడ్డి లొంగుబాటు

2లో





# ఇసుక తోడేళ్లు!

## ప్రాణాలు పోతున్న పట్టదా..!

## అనుమతుల పేరిట అక్రమాలు

- ఇసుక రవాణాలో పేదోని ప్రాణాలు బలి
- మరిమడ్ల, నిజామాబాద్ లలో ఇప్పటికే ఇద్దరు మృతి
- ఇష్టారాజ్యంగా అనుమతులు
- వందల సంఖ్యలో ట్రాక్టర్లు రావడంతో ప్రమాదాలు
- అధికారుల అండతో రెచ్చిపోతున్న మాఫియా
- పట్టించుకోని ఉన్నతాధికారులు

2లో

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: పేదోని ప్రాణాలు పణంగా పెట్టి అక్రమ ఇసుక రవాణా సాగుతోంది. ప్రమాదాలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవలసిన అధికారులే ఇసుక మాఫియాకు తొత్తులై సహకరించడంతో పేదల ప్రాణాలు బలవుతున్నాయి. ఇప్పటికే ఇసుక రవాణాలో ఇద్దరి ప్రాణాలు బలిగొన్న, ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు మాత్రం శూన్యం. అనుమతులు ఒకేసారి వందల సంఖ్యలో ఇవ్వడంతో మూల వాగులోకి ట్రాక్టర్లు తరలిరావడంతో ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అనుమతుల పేరిట అక్రమ ఇసుక దందాకు అడ్డు అదుపు లేకుండా పోయింది. పగలు అధికారుల అండతో అనుమతుల పేరిట అక్రమ రవాణా సాగిస్తే, రాత్రి వేళలో అక్రమార్కులు తెగబడుతూ, ఇష్టానుసారంగా మూలవాగును కొల్లగొడుతున్నారు.

# ఎంక్వైరీ షురూ...!

## చర్యలు ఎప్పుడూ..?
## రిటైర్మెంట్ వరకు కాలయాపన..?
## చక్రం తిప్పుతున్న అధికారులు..?

**కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:** "వడ్డించేవాడు మనవాడైతే.. ఎక్కడున్నా ముక్క దక్కుతుంది" అన్న సామెత..ఆ ప్రభుత్వ శాఖలో అక్షరాలా నిజమవుతోందని చెప్పుకోవచ్చు.తప్పు చేసిన వారిని బోనులో నిలబెట్టాల్సిన అధికారులే..ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగికి రక్షణ కవచంలా మారుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నకిలీ పుట్టిన తేదీతో ఏకంగా ఎనిమిదేళ్ల పాటు అదనంగా సర్వీసులో కొనసాగి, ప్రభుత్వ ఖజానాకు కోటి రూపాయలకు పైగా గండి కొట్టిన వైనం ప్రస్తుతం జిల్లాలో సంచలనంగా మారింది..ఈ విషయాన్ని శుక్రవారం వార్త దినపత్రిక ప్రచురించిన విషయం పాఠకులకు విధితమే..

### అక్షరాలా ఎనిమిదేళ్ల "అక్రమ" సంపాదన!:

నిజానికి ఆ ఉద్యోగి ఎప్పుడో రిటైర్ కావాల్సింది. కానీ, రికార్డుల్లో పుట్టిన తేదీని మార్చేసి, ఎనిమిదేళ్లుగా దర్జాగా జీతం అందుకుంటున్నారు. పూర్తి ఆధారాలతో ఫిర్యాదు అందినప్పటికీ,సంబంధిత శాఖ అధికారులు "చూసీ చూడనట్లు" వ్యవహరించడం వెనుక భారీ స్థాయిలో ముడుపులు చేతులు మారాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

### విచారణా? లేక కాలయాపన ?:

ఈ నెల 28వ తేదీ లోపు సదరు ఉద్యోగిపై ఎటువంటి చర్యలు లేకుండానే సాగనంపేందుకు (రిటైర్మెంట్) తెరవెనుక పావులు కదుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. విచారణ పేరుతో కాలం వెళ్లదీస్తూ,రిటైర్మెంట్ తర్వాత "ఇక మాకేం సంబంధం లేదు" అని చేతులు దులుపుకునేందుకు అధికారులు వ్యూహరచన చేస్తున్నట్లు తెలుస్తోంది. కోటి రూపాయల ప్రజా ధనాన్ని అక్రమంగా కాజేసిన సదరు ప్రభుత్వ ఉద్యోగిపై చర్యలు తీసుకోకపోగా..విచారణ కొనసాగుతూ..... ఉండటం అధికారుల చిత్తశుద్ధిని ప్రశ్నార్థకం చేస్తోందనే చర్చ కొనసాగుతుంది..




### నేడే హైదరాబాద్ అధికారుల రాక:

ఎట్టకేలకు ఈ వ్యవహారంపై సంబంధిత శాఖకు చెందిన రాష్ట్ర స్థాయి అధికారులు స్పందించినట్లు తెలుస్తోంది.. కరీంనగర్ జిల్లా కేంద్రంలో హైదరాబాద్ ఉన్నతాధికారి విచారణ జరుపనున్నట్లు సమాచారం. పదవ తరగతి సర్టిఫికేట్, ఆధార్ కార్డు, ఒరిజినల్ డేట్ ఆఫ్ బర్త్ పత్రాలతో హాజరు కావాలనీ, ఒకవేళ విచారణకు సదరు ఉద్యోగి గైర్హాజరైతే, వివరణ లేకుండానే కఠిన చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు ఉత్తర్వుల్లో స్పష్టం చేసినట్లు తెలుస్తోంది..

### నిజం తేలుతుందా?:

విచారణాధికారి రాకతో కరీంనగర్ కార్యాలయంలో ఉత్కంఠ నెలకొంది. సూపర్వైజర్ స్థాయిలో ఉన్న ఆ ఉద్యోగిపై వేటు పడుతుందా? లేక అధికారుల మేనేజ్‌మెంట్‌తో మళ్ళీ క్లీన్ చిట్ పొందుతారా? అనేది వేచి చూడాలి...

# ప్రాణాలు పోతున్న పట్టదా..!

## ఇసుక రవాణాలో పేదోని ప్రాణాలు బలి
## మరిమడ్ల,నిజామాబాద్ లలో ఇప్పటికే ఇద్దరు మృతి
## ఇష్టారాజ్యంగా అనుమతులు
## వందల సంఖ్యలో ట్రాక్టర్లు రావడంతో ప్రమాదాలు
## అనుమతుల పేరిట అక్రమాలు
## అధికారుల అండతో రెచ్చిపోతున్న మాఫియా
## పట్టించుకోని ఉన్నతాధికారులు

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** పేదోని ప్రాణాలు పణంగా పెట్టి అక్రమ ఇసుక రవాణా సాగుతోంది. ప్రమాదాలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవలసిన అధికారులే ఇసుక మాఫియాకు తొత్తులై సహకరించడంతో పేదల ప్రాణాలు బలవుతున్నాయి. ఇప్పటికే ఇసుక రవాణాలో ఇద్దరి ప్రాణాలు బలిగొన్న, ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు మాత్రం శూన్యం. అనుమతులు ఒకేసారి వందల సంఖ్యలో ఇవ్వడంతో మూల వాగులోకి ట్రాక్టర్లు తరలిరావడంతో ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అనుమతుల పేరిట అక్రమ ఇసుక దందాకు అడ్డు అదుపు లేకుండా పోయింది. పగలు అధికారుల అండతో అనుమతుల పేరిట అక్రమ రవాణా సాగిస్తే, రాత్రి వేళలో అక్రమార్కులు తెగబడుతూ, ఇష్టానుసారంగా మూలవాగును కొల్లగొడుతున్నారు. సహజ సంపదను దోచేయడంతో పాటు పేదోళ్ల ప్రాణాలను బలిస్తున్నారు. మండలంలో ఇసుక మాఫియా ఆగడాలు మిన్నంటుతున్నాయి. భవన నిర్మాణ రంగానికి ఊపిరిపోయాల్సిన ఇసుక, ప్రస్తుతం సామాన్యుల పాలిట మృత్యుపాశంగా మారుతోంది. అనుమతుల పేరిట సాగుతున్న ఈ అక్రమ రవాణాలో అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోవడం, వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. కొందరు అధికారుల అండదండలతో ఇసుక మాఫియా యథేచ్ఛగా చెలరేగిపోతుంటే, ఉన్నతాధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### ఒకటి వే బిల్లు.. పది ట్రిప్పులు

ప్రభుత్వ నిబంధనల మేర కేటాయించిన రీచ్‌ల నుంచి మాత్రమే ఇసుక తరలించాల్సి ఉండగా, క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. ఒకటి వే బిల్లు ఉండగా పదుల సంఖ్యలో ఇసుక ను తరలిస్తున్నారు. అక్రమాలకు తెరలేపి ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. అంతేకాకుండా పలు గ్రామాలలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వాహనాలు రోడ్లపై అతివేగంతో దూసుకుపోతూ పాదచారులను, ద్విచక్ర వాహనదారులను భయాభ్రాంతులకు గురిచేస్తున్నాయి. అలాగే దుమ్ము,ధూళితో తీవ్ర ఇబ్బందులు పడుతూ,ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇక రాత్రి వేళల్లో ఎలాంటి అనుమతులు లేకుండానే పలు గ్రామాలలో ట్రాక్టర్లు మూల వాగు నుంచి ఇసుకను తోడేస్తున్నాయి. ఈ అక్రమార్కులంతా పోలీసుల కళ్ల గప్పి దందాను సాగిస్తున్నారు.

### కాసులకు కక్కుర్తి

మండలంలో మూలవాగును అనుకోని ఉన్న ఆయా గ్రామాలలో వారానికి రెండు, మూడు రోజులకోసారి రీచ్‌ను ఏర్పాటు చేస్తూ, రెవెన్యూ అధికారులు అనుమతులు ఇస్తున్నారు. ఇదంతా బాగానే ఉన్నప్పటికీ అందులో ఓ అధికారి మాత్రం కాసులకు కక్కుర్తి పడి డీడీ లేకుండానే అక్రమ దందాను సాగిస్తున్నట్లు సమాచారం.

అంతేకాకుండా ఈ దందా వెనుక కొందరు క్షేత్రస్థాయి అధికారుల హస్తం ఉన్నట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. మాఫియా ఇచ్చే మామూళ్లకు అలవాటు పడి, అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన వారే, వారికి రక్షణ కవచంలా నిలబడుతున్నారు. తనిఖీలు చేపట్టాల్సిన అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తుండడంతో వారి అక్రమ దందా మూడు డీడీలు..ఆరు ట్రాక్టర్లుగా సాగుతోంది. ఫిర్యాదులు అందినా చూద్దాం.. చేద్దాం అనే మాటలతోనే అధికారులు సర్ది చెబుతున్నారు.

### జరిగిన ప్రమాద ఘటనలు ఇవే

రుద్రంగి మండలం మానాల గ్రామ పంచాయతీ పరిధిలోని చింతమణి తండాకు చెందిన గుగులోతు గంగాధర్, చీకటి పూట మరిమడ్ల అటవీ ప్రాంతంలో అక్రమ ఇసుక ఎత్తేందుకు వెళ్లి ట్రాక్టర్ కింద నలిగి అక్కడికక్కడే ప్రాణాలొదిలాడు.కోనరావుపేట మండలంలోని నిజామాబాద్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి రవి అనే వ్యక్తి కొండాపూర్ మూలవాగులో అక్రమ ఇసుక ట్రాక్టర్‌ను తీసేందుకు వెళ్లి, ప్రమాదవశాత్తు జారి ట్రాక్టర్ క్రింద నలిగిపోయి చికిత్స పొందుతూ మృతిచెందాడు. వెంకట్రావు పేటకు చెందిన నవీన్ అనే వ్యక్తి కాళ్లకు, చేతులకు తీవ్ర గాయాలతో బయటపడ్డాడు. ట్రాక్టర్ క్రింద పడి మృతిచెందడమే కాకుండా అతివేగంతో వెళ్లుతూ ప్రమాదాలకు కారణామైన ఘటనలు ఎన్నో ఉండగా, ఇసుక ట్రాక్టర్లు ఢీకొని వికలాంగులుగా మారిన వ్యక్తులు సైతం ఉన్నారు. అక్రమ ఇసుక తరలింపు వల్ల వారి కుటుంబాల్లో తీరని శోకం మిగిలిపోయింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ ఇసుకాసురులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## మావోయిస్టు అగ్రనేత
# మల్లా రాజిరెడ్డి లొంగుబాటు

**మంథని ప్రభాతవార్త:** మంథని మండలం శాస్త్రులపల్లి గ్రామానికి చెందిన మావోయిస్టు అగ్రనేత కేంద్ర కమిటీ పొలిట్ బ్యూరో మెంబర్ మల్లా రాజిరెడ్డి అలియాస్ సత్తన్న,సాయన్న, ఆదివారం హైదరాబాదులో మావోయిస్టు చీఫ్ దేవ్ జీ తో కలిసి ఎస్ఐబి పోలీసుల ముందు లొంగిపోయారు. రాష్ట్రంలో భద్రతా పరంగా కీలక పరిణామం చోటుచేసుకుంది. మావోయిస్టు అగ్రనేత మల్లా రాజిరెడ్డి ఆదివారం రాష్ట్ర పోలీసుల ఎదుట లొంగుబాటు అయ్యారు. రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారుల సమక్షంలో ఆయన అధికారికంగా లొంగుబాటు అయినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. దీర్ఘకాలంగా మావోయిస్టు ఉద్యమంలో కీలక బాధ్యతలు నిర్వహించిన మల్లా రాజిరెడ్డి, వివిధ ప్రాంతాల్లో పార్టీ కార్యకలాపాల నిర్వహణ, వ్యూహాల అమలు వంటి అంశాల్లో ప్రముఖ పాత్ర పోషించారు ఆయనపై పలు కేసులు నమోదై ఉన్నాయి .

# సింగరేణిలో గుర్తింపు ఎప్పుడు?

## రెండేళ్లు గడిచినా చడీచప్పుడు కరువు!

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** బొగ్గు బెల్టులో కార్మిక రాజకీయాలకు అద్దం పట్టే సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ గుర్తింపు సంఘం ఎన్నికలు 2023 డిసెంబర్ 27న ఘనంగా జరిగాయి. 94.20 శాతం పోలింగ్‌తో కార్మికులు తమ అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించారు. అయితే ఎన్నికలు ముగిసి రెండేళ్ల సమీపిస్తున్నా గుర్తింపు ప్రక్రియ, అమలు అంశాలపై చడీచప్పుడు లేకపోవడం కార్మిక వర్గాల్లో చర్చనీయాంశమైంది."గుర్తింపు ఎప్పుడు?" అనే ప్రశ్నకు సమాధానం కోసం యూనియన్లు, కార్మికులు ఎదురు చూస్తున్నారు.

### భారీ పోలింగ్.. స్పష్టమైన తీర్పు

సింగరేణి చరిత్రలో అరుదుగా కనిపించే స్థాయిలో ఓటింగ్ నమోదైంది. ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చిన కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించారు. ఎన్నికల ఫలితాల్లో సీపీఐ అనుబంధ ఏఐటీయూసీ 16,177 ఓట్లు (43.20 ) సాధించి ఐదు డివిజన్లలో ఆధిక్యం చూపింది. ఓట్ల శాతంలో ముందంజలో నిలిచి గుర్తింపు సంఘంగా విజయం సాధించింది. కాంగ్రెస్ అనుబంధ ఐఎన్టీయూసీ 14,178 ఓట్లు సాధించి ఆరు డివిజన్లలో గెలిచినా, మొత్తం ఓట్ల శాతంలో వెనుకబడి రెండో స్థానంలో నిలిచింది. అంతకుముందు గుర్తింపు సంఘంగా ఉన్న బీఆర్ఎస్ అనుబంధ టీబీజీకేఎస్ ఘోర పరాజయం చవిచూసింది. ఎన్నికల ఫలితాలు కార్మిక వర్గాలలో కొత్త సమీకరణాలకు దారి తీశాయి. యాజమాన్యంతో చర్చల్లో కొత్త గుర్తింపు సంఘం కీలక పాత్ర పోషిస్తుందని అప్పట్లో భావించారు.

### ధృవీకరణ పత్రాలు.. అమలులో ఆలస్యం?

ఎన్నికల అనంతరం ప్రక్రియలు పూర్తిచేసి 2024 సెప్టెంబర్‌లో గెలిచిన సంఘాలకు గుర్తింపు ధృవీకరణ పత్రాలు అందజేశారు. నిబంధనల ప్రకారం గుర్తింపు కాలపరిమితి రెండేళ్లు. అయితే గుర్తింపు వచ్చిన తర్వాత కూడా వేతన సవరణలు, బెనిఫిట్స్, పెండింగ్ సమస్యల పరిష్కారం వంటి అంశాల్లో గణనీయమైన పురోగతి కనిపించలేదని కార్మిక వర్గాలు అంటున్నాయి. గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో యాజమాన్యంతో జరిగే చర్చలు వేగవంతం కావాలని, 11వ వేతన ఒప్పందం అమలు, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు, మెడికల్ సదుపాయాల విస్తరణ, కాలనీల అభివృద్ధి వంటి అంశాలపై స్పష్టత రావాలని కార్మికులు కోరుతున్నారు.

### గుర్తింపు ఎప్పుడు?" – కార్మికుల ప్రశ్న

ఎన్నికల తీర్పు స్పష్టంగా వచ్చినా, గుర్తింపు ప్రభావం నేలమట్టంలో కనిపించడం లేదని పలువురు కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూనియన్ ప్రతినిధులతో యాజమాన్యం సమావేశాల వివరాలు పారదర్శకంగా వెల్లడించాలన్న డిమాండ్ పెరుగుతోంది."గుర్తింపు సంఘం వచ్చాక పరిస్థితులు మారుతాయనుకున్నాం.. కానీ ఇంకా ఎదురు చూపులే" అని పలువురు కార్మికులు అంటున్నారు.

### బీఆర్ఎస్‌కు ఎదురుదెబ్బ

గతంలో గుర్తింపు సంఘంగా ఉన్న టీబీజీకేఎస్ ఈసారి ఘోర పరాజయం చవిచూడటం బీఆర్ఎస్‌కు పెద్ద దెబ్బగా మారింది. కార్మిక వర్గంలో మారుతున్న భావజాలాన్ని ఈ ఫలితాలు ప్రతిబింబించాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఓట్ల శాతంలో ఏఐటీయూసీ ముందంజలో నిలవడం, ఐఎన్టీయూసీ డివిజన్లలో ఆధిక్యం చూపడం కొత్త రాజకీయ సమీకరణాలకు నాంది పలికింది.

### పెండింగ్ సమస్యలు

కార్మికులు ప్రధానంగా లేవనెత్తుతున్న సమస్యల్లో వేతన సవరణలు, బోనస్ చెల్లింపులు కాంట్రాక్ట్ కార్మికుల రెగ్యులరైజేషన్ రిటైర్డ్ కార్మికుల పెన్షన్ సమస్యలు మెడికల్ సదుపాయాల విస్తరణ గనుల్లో భద్రతా ప్రమాణాల పెంపు కాలనీల మౌలిక వసతుల అభివృద్ధి ఈ అంశాలపై గుర్తింపు సంఘం కఠినంగా పోరాడాలని కార్మికులు ఆశిస్తున్నారు.

### యాజమాన్యం స్పందన ఏమిటి?

యాజమాన్యం వర్గాల ప్రకారం, గుర్తింపు ప్రక్రియ నిబంధనల ప్రకారం పూర్తయిందని, చర్చలు దశలవారీగా కొనసాగుతున్నాయని చెబుతున్నారు. కార్మిక సంక్షేమం కోసం చర్యలు తీసుకుంటున్నామని, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు, ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొంటున్నారు.

### ముందున్న మార్గం

గుర్తింపు సంఘం కాలపరిమితి రెండేళ్లు మాత్రమే ఉండటంతో, ఈ వ్యవధిలోనే కీలక నిర్ణయాలు తీసుకురావాల్సిన బాధ్యత యూనియన్ నాయకత్వంపై ఉంది. కార్మికుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలంటే పారదర్శకత, చురుకుదనం అవసరమని విశ్లేషకులు సూచిస్తున్నారు. సింగరేణి బొగ్గు బెల్టులో కార్మిక రాజకీయాలు ఎప్పటికప్పుడు మార్పులు చవిచూస్తున్నాయి. 2023 ఎన్నికల తీర్పు కొత్త ఆశలు రేకెత్తించినా, అమలులో స్పష్టత లేకపోవడం ఆ ఆశలను ప్రశ్నార్థకంగా మార్చుతోంది. "సింగరేణిలో గుర్తింపు ఎప్పుడు? అమలు ఎప్పుడు?" అనే ప్రశ్నలకు సమాధానం రాబోయే రోజుల్లో స్పష్టమవుతుందో లేదో చూడాలి. కార్మిక వర్గం మాత్రం తక్షణ చర్యలకే ఎదురుచూస్తోంది.

## టిఎన్జిఓ రాష్ట్ర అధ్యక్షునికి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల టిఎన్జిఓలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కరీంనగర్ లో ఉద్యోగ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మరియు టిఎన్జిఓ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం జగిత్యాల టిఎన్జిఓ జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి జిల్లా కార్యదర్శి ఊకంటి అమరేందర్ రెడ్డి అధ్వర్యంలో ఉద్యోగులు మారం జగదీశ్వర్ దంపతులకు శాలువా, పూలమాలతో సన్మానించి, జ్ఞాపిక ను అందజేసి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ కి ఆ భగవంతుని ఆశీస్సులుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కాస్తూరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కోశాధికారి ముత్యాల సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర నాయకులు రాగి శ్రీనివాస్, హార్మిందర్ సింగ్, సందీప్, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా నాయకులు రవిచంద్ర, అభిషేక్ రెడ్డి, ఆనంద్, రాజ్ కుమార్, రవి, శ్రావణి, విజయలక్ష్మి, అరుణ, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అయోధ్య బలరాముడి ప్రతిమల బహుకరణ

మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి జీవన్ రెడ్డిల వీరాభిమాని ..రేకుల పెల్లి గ్రామ సర్పంచ్ శేఖర్

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లోని రేకులపల్లి గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ కోన పెల్లి శేఖర్ మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని. మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి లకు అతిపెద్ద వీర అభిమానిగా ఉంటున్నారు. ఈ మధ్యకాలంలో అయోధ్య ,కాశి పుణ్యక్షేత్రాలను దర్శించుకున్న కోనపల్లి శేఖర్ తన అభిమాన నాయకులకు అయోధ్య నుండి బలరాముని ప్రతిమలు తీసుకొచ్చి వారికి బహుకరించి తన అభిమానాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా రేకులపల్లి సర్పంచ్ కొనపల్లి శేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలకు, ప్రజలకు అండగా ఉండే నాయకులు కష్టం ఉంది అని తెలిస్తే వెంటనే స్పందించే వారు దైవ సమానులు మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ మరియు మాజీ మంత్రి జీవన్ రెడ్డి లు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని భగవంతుని ప్రార్థించినట్టు తెలిపారు. ఎక్కడ ఉన్నా ఎక్కడికి వెళ్లినా అభిమాన నాయకులు జీవన్ రెడ్డి లక్ష్మణ్ కుమార్ తమ గుండెల్లో నిలిచి ఉంటారని అనునిత్యం వారి యోగక్షేమాలు ఆశించే శేఖర్ లాంటి కార్యకర్తల ఆశీర్వాదమే వారి బలమని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తెలిపారు.

## ఇద్దరికి వెలుగులు ప్రసాదించిన నేత్రదాత బాపు



**.ఓదెల,ప్రభాతవార్త:** బాధలో కూడా సమాజహితం కాంక్షించి నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులు ఓదెల మండల కేంద్రము నివాసులు కనికిరెడ్డి బాపు గుండెపోటుతో మరణించగా బంధువు కనికిరెడ్డి సురేష్, గ్రామ సర్పంచ్.డా,, సతీష్ నేత్రదానంపై అవగాహన కల్పించగా , సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో ఎల్విపి టెక్నీషియన్ గాజుల సతీష్ సహకారంతో కార్నియాలు సేకరించి హైద్రాబాద్ ఐ బ్యాంక్ కు పంపారు ఈ సందర్భంగా ఓదెల ప్రతినిధులు క్యాతం మల్లేశం క్యాతం వెంకటేశ్వర్లు, మెరుగు సారంగం, అల్లం .సతీష్ నేత్రదాత కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపినారు ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య రాయమల్లమ్మ, కుమారుడు కిషోర్, కుమార్తెలు శైలజ శిరీష లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి,కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు రమేష్,జిల్లా గౌరవ అధ్యక్షులు లగిశెట్టి చంద్రమోళి అభినందనలు ధన్యవాదాలు తెల్పడం జరిగింది.

## రామేశ్వర రామనాథస్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ఆర్థిక కమిషన్ మొదటి చైర్మన్, మాజీ మంత్రి రాజేశం గౌడ్, ఆదివారం రోజున కుటుంబ సభ్యులు శ్యామల దేవి,గుడాల రాజేష్‌లతో కలిసి రామేశ్వరంలోని పవిత్ర రామనాథస్వామి ఆలయాన్ని సందర్శించారు ఆలయ సంప్రదాయం ప్రకారం 22 పవిత్ర తీర్థాలలో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం పవిత్ర రామనాథస్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి, వేద ఆశీర్వచనం గావించారు.ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటిగా వెలుగొందుతున్న ఈ క్షేత్రానికి పురాణ ప్రాశస్తం ఉంది. త్రేతా యుగంలో రావణ సంహారం కోసం లంకకు వెళ్లే ముందు, శ్రీరాముడు ఇక్కడే సైకత లింగాన్ని ప్రతిష్ఠించి శివుడిని ఆరాధించారని భక్తుల నమ్మకం. ఈ పవిత్ర క్షేత్రాన్ని దర్శించుకోవడం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఈ సందర్భంగా రాజేశం గౌడ్ పేర్కొన్నారు.

## 'మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

ముత్తారం, ప్రభాతవార్త:

మద్యానికి బానిసైన ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన ముత్తారం మండలం దర్యాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన చందా మొగిలి (43) గత 2019 సంవత్సరం నుండి స్థానిక గ్రామ పంచాయతీలో వర్కర్‌గా పనిచేస్తున్నాడు. ఇతనికి ఇద్దరు కుమార్తెలు మదాసు మానస, చందా మోనిక ఉన్నారు. గత కొంతకాలంగా మొగిలి మద్యానికి బానిసై ప్రతిరోజూ తాగి వచ్చి భార్యతో గొడవ పడేవాడు. మద్యం మత్తులో పిచ్చిగా మాట్లాడుతుండటంతో కుటుంబ సభ్యులు అతడిని ఆసుపత్రికి తీసుకెళ్లారు. మద్యం మానేయాలని డాక్టర్లు హెచ్చరించినప్పటికీ అతను వినకుండా తాగుతూనే ఉండేవాడు. ఈ క్రమంలోనే శనివారం సాయంత్రం 6 గంటలకు మొగిలి మద్యం తాగి వచ్చి భార్యను తిడుతూ గొడవపడి, ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకున్నాడు. రాత్రి 10:30 గంటల సమయంలో గదిలోని దూలానికి చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ యజమాని మృతితో భార్యాపిల్లలు కన్నీరుమున్నీరవుతున్నారు.

## గొల్ల కేతమ్మ ఆలయాన్ని సందర్శించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు

బీర్‌పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని రంగసాగర్ గ్రామంలోని యాదవుల ఆరాధ్య దైవం గొల్ల కేతమ్మ ఆలయాన్ని మాజీ మంత్రి జీవన్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డికి ఆలయ కమిటీ గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. దేవస్థానంలో అర్చకులు సమక్షంలో ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించి బీర్పూర్ మండల ప్రజలు సుఖశాంతులతో, పాడిపంటలతో ఆయురారోగ్యాలతో విలసిల్లాలని ప్రార్థించారు. అనంతరం భక్తులతో ముచ్చటించి ఆలయ అభివృద్ధికి తన వంతుగా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుభాష్ యాదవ్, మంగేళ గ్రామ సర్పంచ్ బనక సతీష్, మాజీ సర్పంచ్ బనకా శంకర్,మాజీ ఎంపీపీలు రమేష్, జితేందర్ యాదవ్, మాజి సింగల్ విండో చైర్మన్ నవీన్ రావ్, మాజి జెడ్పిటిసి ముక్క శంకర్ యాదవ్, ధర్మపురి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జోగి రెడ్డి, రేకుల పెల్లి గ్రామ సర్పంచ్ శేఖర్,యూత్ కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డి , అడేపు తిరుపతి,వీరెష్ అభిలాష్ యాదవ్, జాడి నగేష్, లక్ష్మీనారాయణ, మొండయ్య, శేఖర్, హరీష్ , గంగారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## వరద కాలువలో తేలిన బిజెపి నాయకుని కారు డెడ్ బాడీ

**-మృతుడు సుద్దపల్లి గ్రామ బిజెపి నాయకుడు రమణారెడ్డి**


**-ఐదు రోజుల క్రితం పెగడపల్లి లో మిస్సింగ్ కేసు**

**-ప్రమాదమా? లేక హత్య? ఆత్మహత్య?**

**-ఘటనపై పలు అనుమానాలు**

మల్యాల/ ప్రభాతవార్త:





మల్యాల క్రాస్ రోడ్డు సమీపంలోని ఎస్సారెస్పీ వరద కాలువ లో ఆదివారం ఉదయం పెగడపల్లి మండలం సుద్దపల్లి గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు తిరమని రమణారెడ్డి(50) బ్రెజ్జా కారు (టీజీ 21ఈ 5734)ప్రవాహంలో తేలడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు అతి కష్టం మీద క్రేన్ సహాయంతో కారును బయటకు తీయగా అందులో రమణ రెడ్డి మృతదేహం లభించింది, వరద కాలువలో నీటి ప్రవాహంలో కారు లోనే మృతదేహంతో బోల్తా పడి తేలి ఉండడం పలు అనుమానాలకు దారితీస్తుంది, వరద కాలువ ఇరువైపులా ఎక్కడ ప్రమాదం చోటుచేసుకున్న ఆనవాళ్లు కనిపించ లేదు, అయితే రమణారెడ్డి ఈనెల 18 న సాయంత్రం ఇంటి నుండి బయలుదేరి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పెగడపల్లి పోలీస్ స్టేషన్లో కనిపించడం లేదని ఫిర్యాదు చేశారని తెలిసింది, అయితే రమణ రెడ్డి క్రిప్టో కరెన్సీ లోభారీ మొత్తంలో నష్టపోయినట్టు ప్రచారం జరుగుతుంది, అంతేకాకుండా ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కూడా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయాడు, ఈ నేపథ్యంలో రమణారెడ్డి కారు తో సహా వరద కాలువ నీటి మల్యాల సమీపం లో తేలడం పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి, కారు ఎక్కడి నుండి ప్రవాహంలో కొట్టుక వచ్చింది ?ఇది ప్రమాదవశాత్తూ జరిగిన సంఘటనా?,లేక హతమార్చి కాలువలో తోసేసారా? ఆత్మహత్య కు పాల్పడ్డారా? అనే సందేహాల వ్యక్తం అవుతున్నాయి, ఈ కోణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు,కాగా సంఘటన స్థలానికి మల్యాల సిఐ నీలం రవి చేరుకొని కారును బయటకు తీసి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు, మృతుడు రమణారెడ్డి ఇంటి నుండి వెళ్లిపోయి తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు స్టేషన్లో మిస్సింగ్ పిటిషన్ ఇచ్చారని, సెల్ ఫోన్ సి సి ఫుటేజీలు, ఫోన్ సిగ్నల్ ట్రాకింగ్ చేస్తున్నామని , కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## ఉరి వేసుకుని రైతు మృతి

ముస్తాబాద్ ప్రభాత వార్త:



ఉరి వేసుకుని రైతు మృతి చెందిన ఘటన ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామములో చోటు చేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పోతుగల్ గ్రామానికి చెందిన అనమేని ఆంజనేయులు(42 )అనారోగ్య కారణాల వలన అప్పుల పాలయ్యాడు.ఆదివారం సాయంత్రం అప్పుల బాధ భరించలేక ఇంట్లో వున్న ఫ్యాన్ కు ఉరి వేసుకుని మృతి చెందాడు.మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి దేవూజి లొంగుబాటు

కోరుట్ల, ప్రభాతవార్త :



మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా చెప్పబడుతున్న దేవూజి తెలంగాణ ఎస్ఐబి పోలీసుల ముందు లొంగిపోయినట్టుగా సమాచారం. మావోయిస్టు విప్లవ ఉద్యమ ప్రస్థానంలో ఈ స్థాయి వ్యక్తిగా ప్రచారం ఉన్న దేవూజి లొంగిపోవడం సంచలనమే. ఆపరేషన్ కగార్ మొదటి విడత లో కొంత విరామం ప్రకటించి కేంద్ర ప్రభుత్వం రెండవ విడతగా రెండు రోజుల క్రితం కగార్ టు పేరున పోలీస్ కూంబింగులు తీవ్రతరం చేసిన నేపథ్యంలో దేవూజీ సరెండర్ అయ్యారన్న వార్త దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యింది. కోరుట్ల పట్టణానికి చెందిన తిరుపతి అలియాస్ దేవూజి 1984 ప్రాంతంలో నక్సలైట్ ఉద్యమంలో అండర్ గ్రౌండ్ గా వెళ్ళాడు. అంతకు ముందు కాలేజీలో రాడికల్ విద్యార్థి సంఘంలో చురుకుగా పనిచేశాడు. అప్పటి విద్యార్థి రాజకీయాల నేపథ్యంలో ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్ మధ్యలో సైద్ధాంతిక , వ్యక్తిగత దాడులు జరిగేవి. ఈ నేపథ్యంలో పోలీసులు అరెస్టు చేస్తున్న క్రమంలో రాడికల్ విద్యార్థి సంఘానికి చెందిన కొందరు విద్యార్థులు అండర్ గ్రౌండ్ కు వెళ్ళిపోయారు. వీరిలో ముక్క వెంకటేశం, ఎండి నిజాముద్దీన్, తిప్పిరి తిరుపతి ముఖ్యులు. కొందరు ఉద్యమ నేపథ్య ంలో లొంగిపోగా మరికొం దరు ఎన్కౌంటర్ కాగా తిప్పిరి తిరుపతి కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి గా ఎదిగాడన్న ప్రచారం జరిగింది. ఆ స్థాయిలో ఉన్న వ్యక్తి సరెండర్ కావడం సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతుంది. తిప్పిరి తిరుపతి ప్రాణానికి ఎలాంటి హాని తల పెట్టవద్దని ఆయన తమ్ముడు తమ్ముని కూతురు పత్రికాముఖంగా సోషల్ మీడియా ముఖంగా ప్రభుత్వాన్ని వేడుకున్నారు. తిప్పిరి తిరుపతి సరెండర్ తో మావోయిస్టు ఉద్యమం అంతిమ దశకు వచ్చిందన్న అంచనాలు వస్తున్నాయి. కేంద్ర కమిటీ సభ్యుడు రాజిరెడ్డి తో పాటుగా మరో పదహారు మందితో కలిసి తిరుపతి తెలంగాణ స్పెషల్ బ్రాంచ్ ముందు లొంగిపోగా మిగిలిన మరికొందరు కూడా త్వరలో ప్రభుత్వానికి సరెండర్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయన్న అంచనాలు వస్తున్నాయి.

# పదవ తరగతి విద్యార్థులు పాలీసెట్ పట్ల అవగాహన కలిగి ఉండాలి

**కాటారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల**

**ప్రిన్సిపాల్ డాక్టర్ రాజకుమార్**

కాటారం , ఫిబ్రవరి 22, ప్రభాతవార్త




జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో శనివారం నిర్వహించిన ఉపాధ్యాయులుపోషకుల సమావేశం సందర్భంగా 10వ తరగతి విద్యార్థులకు పాలీసెట్2026 ప్రవేశ పరీక్షపై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, కాటారం సిబ్బంది ఈ సదస్సుల్లో పాల్గొని విద్యార్థులకు సాంకేతిక విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు.

**పాలిటెక్నిక్ ప్రయోజనాలపై అవగాహన**

పదవ తరగతి తర్వాత విద్యార్థులు తక్కువ సమయంలోనే సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి పాలిటెక్నిక్ ఒక అద్భుతమైన మార్గమని పేర్కొన్నారు. ఈ సదస్సులో విద్యార్థులకు కింది అంశాలపై అవగాహన కల్పించారు:

**పరీక్షా సరళి :** గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం మరియు జీవశాస్త్రం అంశాల నుండి మొత్తం 150 మార్కులకు బహుళైచ్ఛిక ప్రశ్నల రూపంలో పరీక్ష ఉంటుంది. ముఖ్యమైన తేదీలు: ఆన్‌లైన్ దరఖాస్తులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఎటువంటి అదనపు రుసుము లేకుండా దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ ఏప్రిల్ 20, 2026.పరీక్ష తేదీ: పాలీసెట్2026 ప్రవేశ పరీక్ష మే 13, 2026న నిర్వహించబడుతుందని తెలిపారు.

**ఉపాధి అవకాశాలు :** డిప్లొమా పూర్తి చేసిన వెంటనే పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని లేదా ఈసెట్ ద్వారా నేరుగా బీటెక్ రెండో సంవత్సరంలో చేరవచ్చని వివరించారు.

**మంచి ర్యాంక్ సాధించే చిట్కాలు :** విద్యార్థులు ఇప్పటి నుండే ప్రణాళికాబద్ధంగా చదివితే మంచి ర్యాంక్ సాధించవచ్చని, తద్వారా ప్రతిష్టాత్మక ప్రభుత్వ కళాశాలల్లో సీటు పొందవచ్చని సిబ్బంది సూచించారు. అగ్రికల్చర్, హార్టికల్చర్ మరియు వెటర్నరీ కోర్సుల్లో చేరాలనుకునే వారు తప్పనిసరిగా జీవశాస్త్రంపై పట్టు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### పసికందు మృతికి కారణమైన

# అగ్రకుల అహంకారులను ఉరితీయాలి

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ నేత**

**నిందితులపై హత్య కేసు నమోదు చేసి, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరపాలని డిమాండ్**

మహాదేవపూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



నాగర్‌కర్నూల్ జిల్లా కొమ్మెర మల్లన్న జాతరలో రజక కులస్తులపై అమానుషంగా దాడి చేసి, రెండు నెలల పసిపాప మృతికి కారణమైన అగ్రకుల అహంకారులపై తక్షణమే హత్య కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ నేత డిమాండ్ చేశారు. ఆదివారం మహాదేవపూర్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.శ్రీనివాస్ నేత కథనం ప్రకారం.. కొమ్మెర మల్లన్న జాతరలో దైవదర్శనం కోసం రజక కులస్తులైన గణేష్, చంద్రకళ, మోనికలు తమ పసిపిల్లలతో కలిసి క్యూలైన్ లో నిలబడ్డారు. ఆ సమయంలో అక్కడి నిర్వాహకులు దర్శనం కోసం అక్రమంగా డబ్బులు డిమాండ్ చేశారు. "డబ్బులు ఎందుకు ఇవ్వాలి?" అని ప్రశ్నించినందుకు, అధికార పార్టీ సర్పంచ్ తుకారాం రెడ్డి ఆధ్వర్యంలో అతని అనుచరులు సతీష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మధు రెడ్డిలు అగ్రకుల అహంకాం ంతో రెచ్చిపోయా రు. బాధితులను కొబ్బరికాయలు కొట్టే గదిలోకి తీసుకెళ్లి బంధించి విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ క్రమంలో మానవత్వం మరిచి రెండు నెలల పసికందును కిందపడేసి కాళ్లతో తొక్కడంతో ఆ చిన్నారి ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘోరంపై ఫిర్యాదు చేసేందుకు బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా, అప్పటికే అక్కడ ఉన్న సర్పంచ్ తుకారాం రెడ్డి తన పలుకుబడితో వారిని బయటకు గెంటివేయించారని శ్రీనివాస్ నేత ఆరోపించారు. రాజకీయ ఒత్తిళ్ల వల్ల పోలీసులు ఫిర్యాదు కాపీని మాయం చేసి, కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తూ నిందితులను కాపాడుతున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ కేసు విచారణ కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని, పస ి కందు మర ణానికి కారణమైన సర్పంచ్ తుకారాం రెడ్డి మరియు అతని అనుచరులకు మరణ శిక్ష (ఉరిశిక్ష) అమలు చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై జరుగుతున్న నిరంతర దాడులను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలని, బాధితులకు న్యాయం జరిగే వరకు బీసీ సంక్షేమ సంఘం అండగా ఉంటుందని, నిందితులను కఠినంగా శిక్షి ంచకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## కోరుట్ల వార్త

# గ్రామాల చెంత పెద్దపులి జాడలు

**అటవిలోకి వెళ్లొద్దని అధికారుల హెచ్చరిక**

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండలం గోవిందారం, మోత్కరావుపేట, రాజలింగంపేట, ఒడ్యాడ్ గ్రామాల పరిసరాల్లో పెద్దపులి పాదముద్రలు కనిపించడంతో స్థానిక ప్రజల్లో ఆందోళన నెలకొంది. గ్రామాల సమీప అటవీ ప్రాంతాల్లో గుర్తించిన పాదముద్రలను అటవీ సిబ్బంది పరిశీలించగా అవి పెద్దపులివేనని నిర్ధారించారు. సమాచారం అందుకున్న వెంటనే అధికారులు అప్రమత్తమై గ్రామస్తులకు కీలక సూచనలు జారీ చేశారు. అటవీ అధికారుల ప్రకారం, వన్యప్రాణులు సాధారణంగా ఆహారం, నీటి వనరుల కోసం సంచరిస్తూ జనావాసాలకు సమీప ప్రాంతాలకు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా ఎండాకాలంలో అడవుల్లో ఆహార లోపం, నీటి కొరత వంటి పరిస్థితులు ఏర్పడితే మృగాలు మానవ నివాస ప్రాంతాలకు చేరువ కావడం సహజమని తెలిపారు. అందువల్ల ప్రజలు భయాందోళనలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ నేపథ్యంలో సంబంధిత గ్రామాల ప్రజలు అత్యవసరం లేని సందర్భాల్లో అడవిలోకి వెళ్లకుండా ఉండాలని అటవీ శాఖ విజ్ఞప్తి చేసింది. ముఖ్యంగా పశువుల కాపర్లు ఒంటరిగా అడవిలోకి వెళ్లకూడదని, గుంపులుగా ఉన్నా లోతైన అడవి ప్రాంతాలకు వెళ్లడం నివారించాలని సూచించారు. రాత్రి వేళల్లో అడవికి సమీప ప్రాంతాల్లో సంచరించరాదని హెచ్చరించారు. చిన్నపిల్లలు, మహిళలు అడవికి దగ్గరగా వెళ్లకుండా గ్రామ పెద్దలు పర్యవేక్షణ చేయాలని సూచించారు.

# మద్దుల చెరువు దగ్గర శుభ్రం చేసిన సంత్ నిరంకారి మిషన్

కోరుట్ల, ప్రభాతవార్త :

మినీ ట్యాంక్ బండ్ పై "ప్రాజెక్ట్ అమృత్"శ్రీ సద్గురు మాతా సుదీక్ష జి ఆదేశాల మేరకు మద్దుల చెరువు దగ్గర సంత్ నిరంకారి మిషన్ సభ్యులు శుభ్రం చేశారు. శ్రీ సద్గురు బాబా హారదేవ్ సింగ్ జి మహరాజ్ జయంతిని పురస్కరించుకుని కోరుట్ల మద్దుల చెరువు దగ్గర నిరంకారి భక్తులు శుభ్రం చేశారు హారదేవ్ సింగ్ జి జీవిత కాలంలో ఇచ్చిన స్ఫూర్తితో నే ఈ కార్యక్రమాన్ని చేశామన్నారు. స్వచ్ఛ జల స్వచ్ఛ మనసు అనే నినాదంతో ప్రపంచ వ్యాప్తంగా వేలాది సంఖ్యలో జలాశయాన్ని శుభ్రం చేయటమే తమ లక్ష్ ్యమని అన్నారు. కోరుట్ల శ్రీ సంత్ నిరంకారి మిషన్ బ్రాంచ్ 1257 ఆధ్వర్యంలో ఈ కార్యక్రమన్నీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిరంకారి సేవదల్ సభ్యులు, ముఖి జి పాల్గొన్నారు



## మున్సిపాలిటి పాలక వర్గం బాధ్యతల స్వీకరణ

**పట్టణంలో భారీ ర్యాలీ**

**చైర్మన్, వైస్ చైర్మన్‌లను సన్మానించిన పలువురు**

**భూపాలపల్లి, ఫిబ్రవరి22, ప్రభాతవార్త**

భూపాలపల్లి మున్సిపాలిటి చైర్మన్‌గా బుర్ర కోంరయ్య, వైస్ చైర్మన్‌గా అంబాల శ్రీనివాస్ ఆదివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలో ఆదివారం హనుమాన్ దేవాలయం నుండి మున్సిపాలిటి వరకు భారీ ర్యాలీ నిర్వహించి పెద్ద ఎత్తున బాణసంచా పేల్చారు. ఈకార్యక్రమంకు భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు, రాష్ట్ర ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్‌రెడ్డి, జిల్లా కాంగ్రేస్ పార్టీ అద్యక్షులు బట్టు కర్ణాకర్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ తదితరులు పాల్గోన్నారు. అంతకుముందు హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ర్యాలీగా వచ్చిన తర్వాత మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్, వైస్ చైర్మన్‌లు పదవి బాధ్యతలు చేపట్టగా ఎంఎల్ఏ తదితరులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పదవి బాధ్యతలు చేపట్టిన చైర్మన్ బుర్ర కోంరయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణ ప్రజల సంక్షేమం, సేవ చేయటం కోసం పనిచేస్తామని ప్రకటించారు. ఎంతో నమ్మకంతో పట్టణ ప్రజలు ఎన్నుకున్నందున వారి నమ్మకంను వమ్ముకాకుండా అభివృద్ది చేస్తామని వెల్లడించారు. పట్టణంలో మౌళిక వసతులు, రోడ్లు, తాగునీటి సరఫరా, ఇతర సమస్యలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి అభివృద్ధి చేస్తామన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటిని ఆదర్శ వంతంగా తీర్చిదిద్దటం జరుగుతుందని పేర్కోన్నారు. పదవి బాధ్యతలు చేపట్టిన చైర్మన్, వైస్ చైర్మన్‌లను ఐఎన్‌టియుసి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బేతెల్లి మదుకర్‌రెడ్డి, కేంద్ర కమిటీ నాయకులు జోగ బుచ్చయ్య, పసునూటి రాజేందర్, రత్నం సమ్మిరెడ్డి, రఘుపతిరెడ్డి, భూపాలపల్లి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అద్యక్షులు ఎంవి రావు, బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ గడపే చక్రపాణి, ప్రధాన కార్యదర్శి మండల శ్రీనివాస్ తదితరులు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ కలెక్టర్ విజయలక్ష్మి, పట్టణ అద్యక్షులు ఇస్లావత్ దేవన్, కౌన్సిలర్‌లు పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

## మహాముత్తారం మండల సర్పంచ్‌ల ఫోరం ప్రధాన కార్యదర్శిగా బెల్లంకొండ సమ్మయ్య

**మహాముత్తారం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల సర్పంచ్‌ల సంఘం (ఫోరం) నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో జరిగిన సర్పంచ్‌ల సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు.మండల సర్పంచ్‌ల ఫోరం ప్రధాన కార్యదర్శిగా బెల్లంకొండ సమ్మయ్యను, కార్యదర్శిగా రాజు నాయక్ ను ఏకగ్రీవంగా నియమించారు. మండలంలోని సర్పంచ్‌లందరి ఏకాభిప్రాయంతో వీరిని ఎంపిక చేసినట్లు ప్రకటించారు. ఈ నూతన కార్యవర్గ ఎంపికను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పక్కల సడవలి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కొండగొర్ల బాపు అధికారికంగా వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల అభివృద్ధిలో సర్పంచ్‌లందరినీ సమన్వయం చేసుకుంటూ, స్థానిక సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు బెల్లంకొండ సమ్మయ్య, రాజు నాయక్ మండల నాయకులకు, తోటి సర్పంచ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని పలువురు సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన స్నేహితులు

**భూపాలపల్లి రూరల్, (గణపురం) ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**

గణపురం మండల మైలారం గ్రామానికి చెందిన తూముల కుమారస్వామి కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో చనిపోగా 2003 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన మిత్రులు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.. ఈ కార్యక్రమంలో బండ్ల శ్రీనివాస్, మాదం శరత్, దాసరపు శ్రీను,, అమృత శ్రీను, చిదుముల భాస్కర్, కూసు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అభినవ నేతాజీ కి కాంస్య పథకం

**గీసుగొండ ప్రభాతవార్త.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సీఎం కప్ రాష్ట్రస్థాయి యోగ పోటీలలో అభినవ నేతాజీకాంస్య పతకం గెలుచుకున్నాడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పల్లె నుంచి పట్టణం వరకు క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు "స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ," చీఫ్ మినిస్టర్ కప్ 2025 రెండవ ఎడిషన్ క్రీడా పోటీలు ప్రభుత్వం నిర్వహించారు.అందులో భాగంగా ఈ నెల 21 22 తేదీల్లో హైదరాబాదులోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అండర్ 19 యోగా పోటీలలో ఆర్టిస్ట్ యోగ విభాగం లో వరంగల్ జిల్లాకు గీసుగొండ మండల కేంద్రానికి చెందిన "అడుప అభినవ నేతాజీ "కాంస్య పతకం (బ్రాంజ్ మెడల్) కైవసం చేసుకున్నాడు.

## ఉత్సవ కమిటీ అద్యక్షులుగా సంతోష్‌నాయక్

**భూపాలపల్లి, ఫిబ్రవరి22, ప్రభాతవార్త**

సంత్ సేవాలాల్ మహారాజ్ భూపాలపల్లి నియోజక వర్గ ఉత్సవ కమిటీ అద్యక్షులుగా గుగులోత్ సంతోష్‌నాయక్‌ను ఎన్నుకున్నారు. ఆదివారం భూపాలపల్లి పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287 జయంతి సందర్భంగా కమిటీని ఎన్నుకోవటం జరిగింది. ఈనెల 28న ఉదయం 11 గంటలకు పట్టణంలోని భారత్ పంక్షన్‌హాల్‌లో నిర్వహించే జయంతి నిర్వహించటం కోసం ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. అద్యక్షులుగా గుగులోత్ సంతోష్‌నాయక్, ఉపాద్యక్షులుగా నంగావత్ భాస్కర్‌నాయక్, ప్రధాన కార్యదర్శిగా అజ్మీర తిరుపతినాయక్, కోశాధికారిగా భూక్యా సురేష్‌నాయక్, మీడియా కన్వీనర్‌గా ధరావత్ ప్రభుదాస్, ప్రధాన సలహాదారులుగా ఇస్లావత్ దేవన్, గౌరవ అద్యక్షులుగా బానోతు రాజునాయక్, అజ్మీర సమ్మయ్య, గుజురోత్ గడ్డం రాజు, ముఖ్య సలహాదారులుగా అజ్మీర జంపన్న, భూక్యా రాజునాయక్, నంగావత్ నాను, భూక్యా రాజు, అజ్మీర రాజు, సాంస్కృతిక అద్యక్షులు బోడ రాంసింగ్, లావుడియా రఘు, ధరావత్ శారదబాయ్, ఇస్లావత్ రాజునాయక్, మహిళా విభాగం అంగోత్ సుగుణ, భూక్యా సారమ్మ, బోడ పద్మ, లావుడియా పార్మతి, అజ్మీర సునిత, లావుడియా పద్మ ఎన్నికయ్యారు.

## ఘనంగా వరల్డ్ థికింగ్ డే

**భూపాలపల్లి, ఫిబ్రవరి22, ప్రభాతవార్త**

స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫౌండర్ రాబర్ట్ స్టీఫెన్ స్మిత్ బెడన్ పావెల్ జన్మదినంను పురస్కరించుకొని భూపాలపల్లి ఏరియాలో వరల్డ్ థికింగ్ డేను నిర్వహించారు. భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ భూపాలపల్లి ఏరియా ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏరియా ఇంచార్జ్ జీఎం బిక్షమయ్య జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కౌట్ అండ్ గైడ్స్‌లో చేరటం వలన క్రమశిక్షణ, దేశభక్తి పెంపోందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావన్‌కుమార్, క్లర్క్ శివ, లీడర్ శ్రీనివాసరావు, రాజమౌళి, స్వామి, తిరుపతి, సూర్య, రమేష్ తదితరులు పాల్గోన్నారు.

## ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ తరగతులు

**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాత వార్త:**

మండలంలో నూతనంగా ఎన్నికైన 14 గ్రామ పంచాయితీల యొక్క 106 గ్రామ వార్డు సభ్యులకు మొగుళ్ల పల్లి రైతు వేదిక నందు నిర్వహించిన 05 రోజుల శిక్షణా తరగతులు విజయవంతంగా ముగిశాయి.యంపిడిఓ సురేందర్ గౌడ్ అద్వర్యంలో పంచాయితీ రాజ్ చట్టం,ప్రభుత్వ పథకాల అమలు,ఆర్థిక నిర్వహణ పై సభ్యులకు పూర్తీ అవగాహన కల్పించారు.ఈ శిక్షణతో గ్రామాల్లో పరిపాలన మరింత మెరుగవుతుందని, యంపిడిఓ సురేందర్ గౌడ్ తెలిపారు. అనంతరం అన్ లైన్ ద్రువికరణ పత్రాలు అందించారు.శిక్షణ లో టిఓటి నరేష్,శరత్ చంద్ర,శ్రీకాంత్ ఆపరేటర్లు సతీష్, రమేష్, పంచాయితీ కార్యదర్శులు పాల్గోన్నారు. రెండవ బ్యాచ్ 04.03.2026 నుండి 08.03.2026 వరకు 106 మందికి శిక్షణ ఇవ్వనున్నారు.

## పదవ తరగతి విద్యార్థులు పాలీసెట్ పట్ల అవగాహన కలిగి ఉండాలి

**కాటారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల**

**ప్రిన్సిపాల్ డాక్టర్ రాజకుమార్**

**కాటారం , ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో శనివారం నిర్వహించిన ఉపాధ్యాయులుపోషకుల సమావేశం సందర్భంగా 10వ తరగతి విద్యార్థులకు పాలీసెట్2026 ప్రవేశ పరీక్షపై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, కాటారం సిబ్బంది ఈ సదస్సుల్లో పాల్గొని విద్యార్థులకు సాంకేతిక విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు.

**పాలిటెక్నిక్ ప్రయోజనాలపై అవగాహన**

పదవ తరగతి తర్వాత విద్యార్థులు తక్కువ సమయంలోనే సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి పాలిటెక్నిక్ ఒక అద్భుతమైన మార్గమని పేర్కొన్నారు. ఈ సదస్సులో విద్యార్థులకు కింది అంశాలపై అవగాహన కల్పించారు:

**పరీక్షా సరళి :** గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం మరియు జీవశాస్త్రం అంశాల నుండి మొత్తం 150 మార్కులకు బహుళైచ్ఛిక ప్రశ్నల రూపంలో పరీక్ష ఉంటుంది.ముఖ్యమైన తేదీలు: ఆన్‌లైన్ దరఖాస్తులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఎటువంటి అదనపు రుసుము లేకుండా దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ ఏప్రిల్ 20, 2026.పరీక్ష తేదీ: పాలీసెట్2026 ప్రవేశ పరీక్ష మే 13, 2026న నిర్వహించబడుతుందని తెలిపారు.

## మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లన్నకు సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి నూతన మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన నూగిళ్ల మల్లన్నను 5వ వార్డు కౌన్సిలర్ గుజ్జుల కుమార్ ఆదివారం చైర్మన్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా నూగిళ్ల మల్లన్నకు శాలువా కప్పి, పూలబొకే అందజేసి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. 5వ వార్డు అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండ లింగారావు, పిడుగు సంపత్, తాటికొండ నరేష్, సతీష్, లక్ష్మినారాయణ, ప్రసాద్, రాజేందర్ సింగ్ తదితరులున్నారు.

## కళాకారుల ఐక్యతే లక్ష్యం

**-కళాతోరణం అసోసియేషన్ సన్నాహక సమావేశం**

**-యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణ**

గోదావరిఖని, ప్రభాతవార్త:





పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా వివిధ కళారంగాల్లో పనిచేస్తున్న కళాకారుల సంక్షేమం, ఐక్యత, హక్కుల పరిరక్షణ లక్ష్యంగా ఏర్పాటు చేసిన కళాతోరణం ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సన్నాహక సమావేశం ఆదివారం గోదావరిఖని స్నేహ సాహితీ గ్రంథాలయంలో నిర్వహించారు. జిల్లాలోని 24 కళారంగాలకు చెందిన ప్రతినిధులు హాజరై కళాకారుల సమస్యలు, అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు.జిల్లాలోని అన్ని కళారంగాల వారికి ఒక బలమైన ఐక్య వేదికగా అసోసియేషన్ పనిచేస్తుందని నిర్వాహకులు తెలిపారు. కళాకారుల సామాజిక భద్రత, గుర్తింపు, ప్రభుత్వ పథకాల అమలు, యువ కళాకారులకు ప్రోత్సాహం వంటి అంశాలపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ ప్రెసిడెంట్ జనగామ తిరుపతి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన సీనియర్ కళాకారుడు జల్లారం సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని కళాకారులు రెండు నిమిషాలు మోనం పాటించారు.సమావేశానికి పక్క జిల్లాల నుంచి కళాకారులు శ్రీనివాస్, గంగాభవాని హాజరై శుభాకాంక్షలు తెలిపారు. కన్వీనర్లు అశోక వేముల, బడికల గణేష్, జక్కిని శ్రీలత, మేకల శ్రీకాంత్, రేయ్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము కుమార్ యాదవ్, సీనియర్ కళాకారులు దామెర శంకర్, వి6 శంకర్, జమ్మికుంటకు చెందిన గంగాభవాని, అచ్చ సత్యవతి, రాజేష్, గొట్టె మహేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్స్ గ్రేషియా కోసం ఎదురుచూపులు

మెట్‌పల్లి వార్త



## జగిత్యాల జిల్లాలో 50 మంది గల్ఫ్ మృతులు

## రూపాయలు రెండు రూ.2.50 కోట్లు విడుదలలో జాప్యం




**మల్లాపూర్ ప్రభాతవార్త** గల్ఫ్ దేశాల్లో మృతి చెందిన తెలంగాణ కార్మికుల కుటుంబాలను ఆదుకునే అందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూపాయలు 5 ఐదు లక్షల ఎక్స్రేషియా కోసం పలు బాధిత కుటుంబాలు ఎదురుచూస్తున్నాయి. గల్ఫ్ దేశాల్లో పని చేస్తున్న తెలంగాణ కార్మికులు అక్కడ ఏ కారణంతో మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఐదు లక్షల ఆర్థిక సాయం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది.2023 డిసెంబర్ 7వ తేదీ నుంచి ఈ సాయం వర్తిస్తుందని జీవోను ప్రభుత్వం విడుదల చేసింది. క్షేత్రస్థాయిలో దరఖాస్తులకు సంబంధించిన పాస్పోర్టు, మరణ ధ్రువీకరణ పత్రము, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ, బ్యాంకు ఖాతా వంటి పత్రాల సేకరించి జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాలతో సంబంధిత అధికారులు పరిశీలన చేసి పంపారు.

### ఎన్ఆర్ఐ అధికారుల అలసత్వం...

హైదరాబాద్ సచివాలయంలోని జీఏడి ఎన్నారై విభాగంలో అధికారుల అలసత్వం కారణంగా గల్ఫ్ మృతుల కుటుంబాల బ్యాంకు ఖాతాలో ఎక్రేషియా జమ కావడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. బెహరాన్, కువైట్, ఇరాక్ ,ఉమెన్, కత్తర్, సౌదీ అరేబియా, యూనిటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాల్లో పని చేయడానికి వెళ్లిన తెలంగాణ కార్మికులు, ఉద్యోగులు ఏ కారణంగా మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించాల్సి ఉంటుంది. అవసరమైన ధ్రువపత్రాలతో కలెక్టర్కు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి అర్హతను నిర్ణయిస్తారు. బాధిత కుటుంబ సభ్యుడి బ్యాంకు ఖాతాలో నేరుగా రూపాయలు ఐదు లక్షలు జమ చేస్తారు.

### ప్రజా ప్రతినిధులు స్పందించాలని వినతి

జిల్లాలోని 50 మంది గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూపాయలు రెండు కోట్ల 50 లక్షల ఎక్రేషియా అందడంలో జాప్యం చోటుచేసుకుంది. జగిత్యాల జిల్లాకు చెందిన 50 మంది గల్ఫ్ మృతుల కుటుంబాలు ఎక్రేషియా పొందడానికి అర్హులని కలెక్టర్ సత్యప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వానికి పలు పలు దఫాలుగా నివేదికలు పంపారు. కోరుట్ల నియోజకవర్గంలో 19, ధర్మపురిలో 14, జగిత్యాలలో7, ఎవడు వేములవాడలో6, ఆరు చొప్పదండి నియోజకవర్గం లో 4నాలుగు కుటుంబాలకు ఎక్రేషియా మంజూరు అయ్యింది. మొత్తం 50 కుటుంబాలకు ఒక్కొక్కరికి రూపాయలు ఐదు లక్షల చొప్పున రూపాయలు రెండు కోట్ల యాబై నిధులు విడుదల చేయాల్సి ఉంది. ఎక్స్ గ్రేషియా విడుదల చేయడంలో నెలకొన్న జాప్యాన్ని తొలగించాలని బాధిత కుటుంబాలు వేడుకుంటున్నాయి. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యేలు ఎంపీలు జోక్యం చేసుకొని నిధులు విడుదల చేయించాలని బాధిత కుటుంబాలు కోరుతున్నాయి.

### నిధులు విడుదల కావాల్సి ఉంది

**చిన్నమనేని శ్రీనివాసరావు ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ సభ్యులు**



గల్ఫ్ లో పలు కారణాలవల్ల మృతి చెందిన కుటుంబాల సభ్యులకు రాష్ట్రప్రభుత్వం అందించే రూపాయలు ఐదు లక్షల ఎక్రేషియా నిధులు విడుదల కావాల్సి ఉంది. ఎన్నారై సెల్లులో నెలకొన్న జాప్యాన్ని తొలగించి బాధిత కుటుంబాలను ఆదుకోవాలి. జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలన చేసి అర్హుల వివరాలు పంపినప్పటికీ నిధులు విడుదల లో ఎన్నారై సెల్ లో జాప్యం చోటు చేసుకోవడం బాధాకరం. కానీ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నారై కమిటీ ఏర్పడి కుటుంబానికి రూపాయలు ఐదు లక్షలు ఇవ్వడం ఎంతో గర్వకారణం అని అన్నారు.

### బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

**పెనుకుల అశోక్**

**వివిరావుపేట్ ఎన్నారై వ్యవస్థాపక నాయకులు**



గల్ఫ్ మృతుల కుటుంబ సభ్యుల ఖాతాలో రూపాయలు ఐదు లక్షల ఎక్రేషియా కు చెందిన డబ్బులను ప్రభుత్వం వెంటనే జమ చేయాలి. అర్హుల ఎంపిక పూర్తయి నిధులు మంజూరు జరిగినప్పటికీ డబ్బులు విడుదల కాకపోవడంతో బాధిత కుటుంబాలు ఇబ్బందులు పడు తున్నాయి. బాధిత కుటుంబ సభ్యులకు సరైన సమయంలో ఎక్స్ గ్రేసియా అందితేనే ప్రయోజనం చేకూరుతుంది.

## అంబేద్కర్ పరీక్షల నిర్వహణ అమోఘం జేడీ డాక్టర్ రాజేందర్ రెడ్డి

మెట్పల్లి అర్బన్ ప్రభాతవార్త :



ఈ నెల 17 వ తేదీ నుంచి ప్రారంభమైన అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నారని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ (జే డి) డాక్టర్ రాజేందర్ రెడ్డి కితాబిచ్చారు. జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలఅంబేద్కర్ అధ్యయన కేంద్రాన్ని (46) ఆదివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , రెగ్యులర్ పరీక్షల మాదిరి అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పరీక్షలను నిర్వహిస్తున్నారని, అందువల్ల విద్యార్థులకు విద్యా ప్రమాణాలు పెరగడంతో పాటు పోటీ పరీక్షలలో పాల్గొనడానికి అవకాశం ఉందని అన్నారు. ఈ అధ్యయన కేంద్రంలో పరీక్షల నిర్వహణ పటిష్టంగా ఉందని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులు క్రమ శిక్షణతో మెలుగుతున్నారని, రెగ్యులర్ విద్యార్థుల మాదిరిగా పరీక్షలు రాస్తున్నారని ఆయన కొనియాడారు. పరీక్షల నిర్వహణ పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య, కళాశాల అంబేద్కర్ కో ఆర్డినేటర్ బిల్ల రాజేందర్ లను జేడీ డాక్టర్ రాజేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఆయన వెంట సిబ్బంది కొమురయ్య , కళాశాల పరీక్షా కేంద్రం పరిశీలకులు సత్యనారాయణ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాలుగోసారి గెలిచి రికార్డు సృష్టించిన కౌన్సిలర్ కు సన్మానం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ మున్సిపాలిటీలో వరుసగా నాలుగు సార్లు ప్రజల మద్దతుతో విజయం సాధించి రికార్డు సృష్టించిన 26వ వార్డు కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య కు ఆదివారం హుజురాబాద్ లో వార్డు ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వార్డు ప్రజలు, ముఖ్య నాయకులు, అభిమానులు కేసిరెడ్డి లావణ్య, ఆమె భర్త నరసింహా రెడ్డిలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ... సాధారణంగా కౌన్సిలర్ గా ఒకసారి గెలవడమే కష్టంగా ఉన్న ఈ రోజుల్లో వరుసగా నాలుగు సార్లు ఒకే వార్డులో గెలవడం గొప్ప విషయం అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉన్న వ్యక్తులకు మాత్రమే ఇది సాధ్యమవుతుందని అన్నారు. కొంత మంది లావణ్యను ఎప్పటికి ఈమెనా అని ఎన్నికల్లో ఈర్ష్యతో అన్నప్పటికి ప్రజలు మాత్రం మంచి పనులు చేసే వ్యక్తులు ఎన్నిసార్లు గెలిచిన తప్పు లేదని ఈమె ఎన్నిక ద్వారా నిరూపించారని వారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రముఖులు గోవర్ధన్, డాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ నాగలింగం, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అగ్రవర్ణాల దాడిలో చిన్నారి మృతి...

### -- హుజురాబాద్‌లో మిన్నంటిన నిరసన

**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాత వార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో బిసి (చాకలి) కులానికి చెందిన కుటుంబంపై అగ్రవర్ణాలు జరిపిన అమానవీయ దాడిని నిరసిస్తూ హుజురాబాద్ పట్టణంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ చౌరస్తాలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోయిన చిన్నారి మౌనికకు కొవ్వొత్తులతో నివాళులు అర్పించి, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కుమ్మెర గ్రామానికి చెందిన చాకలి కుటుంబంపై అదే గ్రామానికి చెందిన కొందరు అగ్రవర్ణ వ్యక్తులు క్రూరంగా దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో తల్లి, కొడుకు, కోడలు తీవ్రంగా గాయపడగా, చిన్నారి మౌనికపై వారు చూపిన పాశవిక ప్రవృత్తి వల్ల ఆ పాప ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన నాగరిక సమాజం తలదించుకునేలా ఉందని ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నారి మౌనిక మృతికి కారణమైన నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠినంగా శిక్షించాలని, బాధితులకు ప్రభుత్వం తక్షణమే స్పందించి భారీ ఆర్థిక సహాయం ప్రకటించడంతో పాటు ఆ కుటుంబానికి అండగా నిలవాలని, బలహీన వర్గాలపై జరుగుతున్న ఇటువంటి దాడులను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ, వివిధ ప్రజా సంఘాల నాయకులు మంద రాజు (మండల అధ్యక్షులు), సాదుల రవీందర్ (బీసీ సంఘం నాయకులు), కొలిపాక సారయ్య, భీమోజు సదానందం, ఖాలిక్ హుస్సేన్ (17వ వార్డు కౌన్సిలర్), రామ్ రాజేశ్వర్, వేల్పుల ప్రభాకర్, భువనచంద్ర తిప్పారపు, కండే తిరుపతి, పొడిశెట్టి వెంకటరాజం, పంజాల రవీందర్, మొలుగురి కొమురయ్య, ఎర్ర మొగిలి పాల్గొన్నారు.

## సుందర సత్సంగ్ ఆధ్వర్యంలో చైర్మన్ కు సన్మానం

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



మెట్ పల్లి సుందర చైతన్యానంద స్వామి సత్సంగం ఆధ్వర్యంలో ఆదివారం మురళీకృష్ణ ఆలయంలో ఇటీవల నూతనంగా మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన మైలారపు లింబాద్రిని సుందర చైతన్యానంద సత్సంగ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. భగవాన్ శ్రీమురళీకృష్ణ స్వామి ఆశీస్సులు లింబాద్రికి ఉండాలని కోరుకుంటున్నట్లు వారు పేర్కొన్నారు. లింబాద్రి మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సుందర సత్సంగం కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో వైభవంగా శ్రీ లలితా త్రిపుర సుందరి హోమం

**సిరిసిల్ల బ్యూరో , ఫిబ్రవరి 22,ప్రభాతవార్త**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో రజతో త్సవ వేడుకలు కన్నుల పండువగా సాగుతున్నాయి. మణికంఠుని నామస్మరణతో ఆలయ ప్రాంగణం పులకించిపోతుండగా, లోక కళ్యాణార్థం నిర్వహించిన శ్రీ లలితా త్రిపుర సుందరి హోమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.ఆదివారం ఉదయం ఆవాహిత మంటప దేవత అర్చన స్థాపిత దేవతల మూల మంత్ర జపములు అనంతరం శ్రీ లలిత త్రిపుర సుందరి హోమం సాయంత్రం పుష్పార్చన,



పడిపూజను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయ వ్యవస్థాపకులు, ట్రస్ట్ చైర్మన్ రాచ విద్యాసాగర్ గురు స్వామి , ప్రధాన కార్యదర్శి గడ్డం భగవాన్, కూన సురేష్, దుబ్బ విశ్వనాథం, అన్నల్ దాస్ అనిల్ కుమార్, బొందుగుల శ్రీనివాస్ అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

# మోకాళ్ళపై రైతుల నిరసన

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

కాళేశ్వరం11ప్యాకేజ్ 6 కెనాల్ పనులు పూర్తి చేయాలని రైతులు చేపట్టిన నిరాహార దీక్ష 13వ రోజుకు చేరుకుంది.ఆదివారం దీక్షా శిభిరం వద్ద రైతులు మోకాళ్లపై నిరసన తెలిపారు.గతంలో19రోజులు దీక్ష చేసిన ఫలితం లేదని విమర్శించారు.13 రోజులుగా దీక్షలు చేస్తున్న ప్రభుత్వానికి చలనం లేదన్నారు.మిమ్మల్ని ఓటు వేసి గెలిపించినందుకు మాకు మేమే మోకాళ్ళ కూర్చొని శిక్ష వేసుకుంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో రైతులు కరికె నవీన్ కుమార్,కమటం శ్రీధర్,అక్కి శ్రీనివాస్,ఈర కొమురయ్య,కైఫ్, పయ్యావుల రాజమణి, దుమాల భారతి,ధూమాల అనిత, ధూమాల సౌజన్య, కడారి రేణుక ,కమటం



సమత,పయ్యావుల లత,రౌతు లచ్చవ్వ, ఈర పద్మ తదితర రైతులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలపై పోరాటం చేస్తే దాడులు చేస్తే ఊరుకోం

**బిజెపి పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్**

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

ప్రజా సమస్యలపై పోరాటం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులతో దాడి చేస్తుందని బిజెపి పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ ఆరోపించారు. కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే ఇంటి పై దాడిని నిరసిస్తూ ఆదివారం బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వమని ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే దాడులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ఎన్ని దాడులు చేసిన ప్రజా



సమస్యలపై నిరంతరం బిజెపి పార్టీ సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి నరేష్, నాయకులు మెరుగు శ్రీనివాస్, రాజు, కనకయ్య ,రవి , నరసయ్య తదితరులు పాల్గొన్నారు

# సర్దార్ పాపన్న విగ్రహ నిర్మాణానికి భూమి పూజ

**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**



.తంగళ్ళపల్లి మండలం కస్బె కట్కూర్ గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ నిర్మాణానికి గౌడ సంఘం నాయకులు ఆదివారం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న ను సమాజం స్ఫూర్తిగా తీసుకొని ప్రతి గ్రామంలో సర్దార్ పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవాలని గౌడ సంఘం నేతలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పొన్నం తిరుపతి గౌడ్,పొన్నం వెంకటేష్ గౌడ్,పొన్నం లక్ష్మణ్ గౌడ్,గౌడ సంఘ సభ్యులు,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# సారంపల్లిలో ఉచిత వైద్య శిబిరం.

**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**



.తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ళ లావణ్య నర్స య్య,పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద చిన్న పిల్లలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.శిరీష మల్టీ స్పెషలిటీ హాస్పిటల్,సిరిసిల్ల చిల్డ్రన్ డాక్టర్ రాకేష్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో పిల్లలకు పరీక్షలు చేసి హాస్పిటల్ యాజమాన్యం మందులు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం పట్ల హాస్పిటల్ యాజమాన్యనికి,గ్రామ పంచాయతీ పాలక వర్గానికిగ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ల లావణ్య,వార్డ్ సభ్యులు ఎండీ ఖాదర్,బుర్ర భారతవ్వ,కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మునిగేలా రాజు,ఎండి హనీఫ్,కోల గంగారాం,బరిగేలా రాజు,ప్రభాకర్,వినేశ్,ప్రవీణ్,అభిషేక్,రాము తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి పరీక్ష శిబిరం

**.తంగళ్ళపల్లి,ప్రభాత వార్త..**

తంగళ్ళపల్లి మండలం మండేపెల్లి గ్రామంలోని రెడ్డి సంఘ భవన కార్యాలయంలో శ్రీ భవానీ ఐ క్లినిక్ ఆప్టికల్ సిరిసిల్ల వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం సర్పంచ్ గాదగోని సాగర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరంలో గ్రామస్తులకు ఉచితంగా అన్ని రకాల కంటి పరీక్షలు చేసి అవసరం ఉన్నా వారికి కంటి ఆపరేషన్లు చేస్తామని హాస్పిటల్ వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాధగోని సాగర్,ఉపసర్పంచ్ యాస సందీప్,అమరాగొండ ప్రభుదాస్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# సిరిసిల్ల వార్త



# సమాజంలో వైద్యుల పాత్ర కీలకం

**సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ**

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త**



రోగులకు చికిత్స చేయడంతో పాటు సమాజాన్ని బలోపేతం చేయడంలో కూడా వైద్యులు కీలక పాత్ర పోషిస్తారనిసినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ఐడిఎ ఇన్‌స్టాలేషన్ ప్రోగ్రామ్ ఆదివారం ఘనంగా సిరిసిల్ల లో జరిగింది. డాక్టర్ విజయ్ కుమార్ అధ్యక్షుడిగా,డాక్టర్ సతీష్ కుమార్ కార్యదర్శిగా,డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి కోశాధికారిగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ వైద్యులు అందించే గొప్ప సేవను ఆయన ప్రశంసించారు వైద్య వృత్తిలో నైతికత, అంకితభావం మరియు కరుణ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. రోగులకు చికిత్స చేయడంలో మాత్రమే కాకుండా సమాజాన్ని బలోపేతం చేయడంలో కూడా వైద్యులు కీలక పాత్ర పోషిస్తారని ఆయన అన్నారు. సమాజ సంక్షేమం కోసం ఐడిఎ సేవా కార్యకలాపాలను ఆయన ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజు, డాక్టర్ శివరామకృష్ణ, డాక్టర్ గోపీకృష్ణ, డాక్టర్ రాజేందర్, డాక్టర్ పూర్ణ, డాక్టర్ నరేష్, డాక్టర్ సత్యన్వేష్, డాక్టర్ ఓం బ్రహ్మ, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ ఆకాంక్ష, డాక్టర్ భవాని, డాక్టర్ శిల్ప, డాక్టర్ కీర్తి, డాక్టర్ లహరి, డాక్టర్ ప్రీతి, డాక్టర్ నికిత మరియు డాక్టర్ మోనిక, తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ ఘటనపై శాయంపేటలో నిరసన



**. శాయంపేట,ఫిబ్రవరి 22,(ప్రభాతవార్త)**

శాయంపేట మండలం కేంద్రంలోని వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లాలోని కమ్మెర గ్రామంలో రజక సామాజిక వర్గానికి చెందిన కుటుంబంపై జరిగిన దాడి ఘటనను ఖండిస్తూ ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా రజక సంఘం మండల అధ్యక్షుడు జాలిగాపు అశోక్ మాట్లాడుతూ, కమ్మెర గ్రామంలో దేవాలయ దర్శనానికి వెళ్లిన బాధిత కుటుంబాన్ని స్థానిక సర్పంచ్ అనుచరులు అవమానించి దాడి చేశారని ఆరోపించారు. ఘటనలో గణేష్ అనే యువకుడిని బంధించి వేధించడమే కాకుండా, కుటుంబ సభ్యులపై కూడా దాడి జరగడంతో రెండు నెలల పసికందు మృతి చెందినట్లు తెలిపారు.బాధిత కుటుంబం పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ కేసు నమోదు చేయలేదని ఆరోపిస్తూ, వెంటనే సంబంధిత వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసనకు బహుజన సంక్షేమ సంఘం(బిఎస్ఎస్),అంబేద్కర్ విద్యార్థి సమైఖ్య( ఏబిఎస్ఎఫ్) సంపూర్ణ మద్దతును తెలిపారు.ఈ కార్యక్రమంలో మారపల్లి క్రాంతి కుమార్,రాయరాకుల మొగిలి,మొగం సుమన్,కొమ్మరాజు ప్రశాంత్,నాగుల పవన్ కళ్యాణ్, మారపల్లి విజయ్ కుమార్, సుధాకర్ (డాన్), రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాస్థాయి స్వచ్ఛ హరిత విద్యాలయం పురస్కారంకు

# ఎంపికైన పీ.ఎం.శ్రీ బీర్పూర్ ప్రాథమిక పాఠశాల

**◆జిల్లా కలెక్టర్, డి.ఇ.ఓ చేతుల మీదుగా అవార్డు స్వీకరణ**

**◆ప్రధానోపాధ్యాయులు జూపక సుదర్శన్**

బీర్ పూర్ ప్రభాత వార్త:









జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని పీ.ఎం.శ్రీ ఎం.పీ. పీ.ఎస్ ప్రాథమిక పాఠశాల జిల్లాస్థాయిలో స్వచ్ఛ హరిత విద్యాలయ అవార్డు కు ఎంపికైంది. పీఎం శ్రీ ఎం.పీ.పీ ఎస్ బీర్పూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు రాష్ట్రస్థాయి హరిత మిత్ర అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ఎల్.ఎఫ్.ఎల్ హెచ్.ఎం పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించడంలో కృషి చేశారు , ఇందులో భాగంగా త్రాగునీటి కొరకు మినరల్ వాటర్ సౌకర్యం, ఫ్లవర్స్ గార్డెన్ ,హైజిన్ , శానిటేషన్, హ్యాండ్ వాష్, టాయిలెట్లు పరిశుభ్రత, మరియు పీఎం పోషణలో భాగంగా పాఠశాల ఆవరణలో సేంద్రియ ఎరువుల ద్వారా కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేశారు. ఇందులో నుండి విద్యార్థులకు మధ్యాహ్న భోజనములో ప్రతిరోజు వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయలు మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం అందిస్తున్నారు. తడి చెత్త ,పొడి చెత్త, ప్లాస్టిక్ సంచులు వస్తువుల నిషేధం పై విద్యార్థులకు అవగాహన చేశారు. విద్యార్థుల ప్రవర్తనలో మార్పు, రైన్ వాటర్ హార్వెస్టింగ్ ఏర్పాటు చేయడం ద్వారా నీటిని పొదుపు చేయడం, సోలార్ పానల్ ఏర్పాటు ఏకో క్లబ్ కమిటీ ఏర్పాటు లో భాగంగా మొక్కలు నాటడం వాటిని పరిరక్షణ, తరగతికి ఒక డస్ట్ బిన్ ఏర్పాటు చేయడం, పైప్ కంపోస్ట్ , వర్మి కంపోస్టులు ఏర్పాటు చేసి వాటి ద్వారా వచ్చిన ఎరువులను కిచెన్ గార్డెన్ కు వేయడం మరియు వృధాగా పోతున్న నీరును మొక్కలకు అందించడం, వాటర్ టెస్టింగ్, మొదలు వాటిని ఏర్పాటు చేయడం ద్వారా సర్వేలో బీర్పూర్ పాఠశాలకు 5 స్టార్ రేటింగ్ వచ్చిందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ప్రభుత్వం గుర్తించి పాఠశాలకు స్వచ్ఛ హరిత విద్యా లయం పురస్కారం గౌరవనీయులు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ , జిల్లా విద్యాధికారి కే. రాము చేతుల మీద నుండి ప్రశంస పత్రం మేమెంటో అవార్డు లను ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ కు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమం లో ఏ ఎం ఓ సెక్టోరల్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి , సెక్టోరల్ ఆఫీసర్ కోరుట్ల మహేష్, సెక్టోరల్ ఆఫీసర్ చిప్ప సత్యనారాయణ మరియు పరీక్షల విభాగం అధికారి పి. నరేందర్ మరియు 18 మండలాల విద్యాధికారులు పాల్గొన్నారు, పాఠశాలకు అవార్డు తీసుకురావడంలో నిరంతరం కృషి చేసిన ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు బీర్పూర్ గ్రామస్తులు యువకులు అభినందనలు తెలిపారు.

## జగిత్యాల వార్త

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

రాయికల్ ప్రభాతవార్త:



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రాయికల్ పట్టణానికి చెందిన ముచ్చర్ల సుదర్శన్ రెడ్డి, కొడిమ్యాల రమ కుటుంబాలను మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. మృతి పట్ల వివరాలు తెలుసుకొని మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట కౌన్సిలర్ రాకేష్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, నాయకులు తంగేళ్ల రమేష్, కడకుంట్ల నరేష్, మున్ను, పొన్నం శ్రీకాంత్, ఎద్దండి లింగారెడ్డి, బాపురపు రాజీవ్, కాశవేని రాజేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నక్కలగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

రాయికల్ ప్రభాతవార్త:



రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామంలో ఆదివారం నక్కలగుట్ట శ్రీ లక్షి ్మ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించబడింది. గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో, గ్రామ ప్రజల సౌజన్యంతో మహా అన్నదానం, రథోత్సవం తదితర కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు అర్చకులు వెంకట కృష్ణ తెలిపారు. స్వామివారి కళ్యాణోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి, జగిత్యాల జిల్లా తొలి మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొన్నారు. యాచమనేని గంగారావు-రాధమ్మ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు అన్నదాన వితరణ చేపట్టగా, బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన రోజు నుండి యువమిత్ర యూత్ సభ్యులు భక్తులకు త్రాగునీరు అందించారు. ఈ సందర్భంగా సేవలందించిన వారందరికీ గ్రామ పాలకవర్గం తరఫున, గ్రామ ప్రజల తరఫున సర్పంచ్ గుర్రం మహేందర్-భావన, ఉపసర్పంచ్ మూగల సంజీవచారి, నాయకులు జక్కుల చంద్రశేఖర్, జక్కుల సాగర్, ఏనుగు ముత్యం రెడ్డి నలువాల రాము కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ సూర్య ధన్వాంతర దేవాలయంలో ప్రత్యేక పూజలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:





పట్టణంలో ఉషాచాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు. స్వామి వారికి పంచామృత అభిషేకం, ముడుపు సమర్పణ ఉచిత అమృత నిర్గుండి కశాయం వితరణ కార్యక్రమం జరిపించారుఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక రోజు ప్రతి ఆదివారం సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉందన్నారు యజ్ఞం ట్రస్ట్ విజయవాడ తిరు సాయి రచించిన నాలో మహాభారతం పుస్తకం ఉచిత పంపిణి చేసారు యిట్టి కార్యక్రమములోఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, చైర్మన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్, గిరి నాగభూషణం, సహాయ కోశాధికారి గోపి, సహాయ కార్యదర్శి భారతాల రాజ సాగర్, పెద్ది శ్రీనివాస్, గుండ శ్రీనివాస్, పూర్ణ చందర్, ఎలిమిల్ల సత్యనారాయణ, రాజేష్, సిరిపురం గోపి, లక్ష ్మణ్, మురళి, కిరణ్, రవి, మోహనరెడ్డి, అనూష, అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

**-తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:




పెన్షనర్ల పెండింగ్ లో ఉన్న సమస్యలను యుద్ధ ప్రాతిపదికగా పరిష్కరించాలని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. టి. పి. సి. ఏ. జగిత్యాల జిల్లా శాఖ జిల్లా స్థాయి సమావేశం అసోసియేషన్ కార్యాలయం లో నిర్వహించగా పెన్షనర్ల సర్వీస్ రూల్స్ పుస్తకాలను సభ్యులకు హరి అశోక్ కుమార్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడు తూ గత రెండేళ్లుగా రిటైర్ అయిన వారికి నేటికీ ప్రయోజనాలు అందక పోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దీర్ఘ కాలంగా అమలుకు నోచుకోని డి. ఎ. లు, పీ ఆర్సీ, తదితర డిమాండ్లను తమ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును సచివాలయం లో కలిసి విన్నవించమన్నారు. వృద్ధాప్యం లో ఉన్న పెన్షనర్లు పోరుబాట పట్టకుండా చూడాల్సిన భాద్యత ప్రభుత్వం పై ఉందన్నారు.

## ముందస్తుగా వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు రాష్ట్ర నాయకులు మొరపల్లి సత్య నారాయణ రావు కూతురు వివాహం సందర్భాహ ముందస్తు వివాహ వేడుకలకు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ రాధిక దంపతులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.



# శ్రీ మల్లికార్జున స్వామి కృపా కటాక్షాలు ప్రజలపై ఉండాలి

### -షీప్ బ్రీడర్ కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్

**మానకొండూర్, ప్రభాతవార్త:**

మానకొండూర్ మండలం లోని రంగపేట గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో జిల్లా ప్రాథమిక గొర్రెల పెంపకదారుల సహకార సంఘం జిల్లా చైర్మన్ , చేగుర్తి గ్రామ సర్పంచ్ బాషవేణి సరోజన మల్లేశం యాదవ్ పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ నూతనంగా నిర్మాణం చేపట్టిన రంగపేట శ్రీ మేడలంబ, కేతకంబ సమేత మల్లికార్జున స్వామి గుడిని చాలా అద్భుతంగా నిర్మాణం చేపట్టిన రంగపేట గ్రామ ప్రజలకు ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. ఆలయ నిర్మాణానికి తనవంతు సాయం గా రూ.10 వేల రూపాయలు విరాళం అందించడం జరిగిందన్నారు. స్వామి వారి కృపా కటాక్షాలు ప్రజలందరి పై ఉండి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ యాదవ సంఘం నాయకులు చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్ ను అఖిల భారత యాదవ



మహాసభ జిల్లా అధ్యక్షుడు నాగారపు సత్యనారయణ యాదవ్ ను శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు నాగారపు సత్యనారాయణ యాదవ్, ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా యూనియన్ హడక్ కమిటీ సభ్యులు కాల్వ సురేష్ యాదవ్, దాడి ఆంజనేయులు యాదవ్, రంగపేట గ్రామ ఉపసర్పంచ్ వేల్పుల కొమురయ్య యాదవ్, గ్రామ గొర్ల కాపరుల సహకార సంఘం అధ్యక్షుడు రాపెల్లి రాకేష్ యాదవ్,ముక్కెర కొమురయ్య యాదవ్ , దాడి లచ్చయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం చేయడమే ప్రజాప్రభుత్వ లక్ష్యం

### - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**వేములవాడ, ప్రభాతవార్త:**





పేదల సొంతింటి కల సాకారం చేయడమే ప్రజాప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వేములవాడలోని 13, 26వ వార్డు అర్బన్ మండలం చంద్రగిరి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు సొంత ఇల్లు కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి నివాస సౌకర్యం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత ్వం రపజల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. లబ్ధిదారులు కొత్త ఇళ్లలో సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# చెస్ టోర్నమెంట్ ప్రారంభం

**కరీంనగర్ స్పోర్ట్స్,ప్రభాతవార్త:**



నగరంలోని భగత్ నగర్‌లో జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వ ర్యంలో నిర్వహించిన అండర్13 జూనియర్స్,ఓపెన్ చెస్ టోర్నమెంట్‌ను ఆదివారం డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెస్ ఆట మేధా శక్తిని పెంపొందించే అత్యుత్తమ క్రీడలలో ఒకటని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నేర్చుకో వాల్సి న గేమ్ అని పేర్కొన్నారు. జీనియస్ చెస్ అకాడమీ ద్వారా వేద భవన్, బాలకుటీర్ వంటి సంస్థల పిల్లలకు ఉచితంగా చెస్ నేర్పించడం అభినందనీయమని కొనియాడారు. అకాడమీ డైరెక్టర్ అనూప్ కుమార్ చేస్తున్న సేవలను అభినందించారు. అనంతరం టోర్నమెంట్‌లో మొదటి ఎత్తును వేసి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ చైర్మన్ కంకటి కనకయ్య, పండుగ నాగరాజు, నూనె సాయికృష్ణ, డైరెక్టర్ అనూప్ కుమార్, కోఆర్డినేటర్ సృజన్ కుమార్, చీఫ్ ఆర్బిటర్ అనిల్, వెంకన్నతో పాటు అకాడమీ కోచ్‌లు అభిరామ్, రేవిక్, ప్రభు, శ్రీనిజ, స్వాతి, సిరి తదితరులు పాల్గొన్నారు.

### జగిత్యాల కవికి

# హైదరాబాద్‌లో ఘన సన్మానం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;**



జనజాగృతి కళాసమితికవి సాయంత్రం సోషల్ మీడియా గ్రూపు 8వ ఆత్మీయ సమ్మేళనం హైదరాబాద్ నాచారం లోని ప్రతిభ పాఠశాల లో ముక్కెర సంపత్ గారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో జగిత్యాల పట్టణానికి చెందిన కవి వోదెల గంగాధర్ ని శాలువా, జ్ఞాపిక లతో ఘనంగా అతిధులు సన్మానించడం జరిగినది.వోదెల. గంగాధర్ జిల్లా గ్రామీణభివృద్ధి కార్యాలయం లో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్నారు.హాజరైన ముఖ్య అతిధిఐ.ఏ.ఎస్. అధికారి శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతు జాతిని, సమాజాన్ని తట్టి లేపేది కవులే నని, సమాజం స్థితి గతులను మార్చే శక్తి రచయిత లకు ఉన్నదని, ఇలాగే కవులు, రచయితలు, కళాకారులు కృషి చేయాలనీ అన్నారు. సినీ గేయ రచయితలు మిట్టపల్లి. సురేందర్, మోనశ్రీ మల్లిక్, అరుణోదయ నిర్మల, మందాడి. సుధాకర్ రెడ్డి ఇంకా పలువరు ప్రముఖులు మాట్లాడటం జరిగినది.రెండు రాష్ట్రాల నుండి కవులు, రచయితలు తదితరులు పాల్గొనడం జరిగినది.సన్మానం పొందిన కవి ని జిల్లాకి చెందిన మార. విజయలక్ష్మి, గుండేటి. రాజు, మాడిశెట్టి. శ్రీమివాస్, వెన్న. మహేష్, రామగిరి. రమేష్, అయిత. అనిత, బండి విజయ్, పులి శ్రీను, నాలువల. అశోక్ ఇంకా పలువురు అభినందించడం జరిగినది.

# కరీంనగర్ వార్త

# మేయర్ బాధ్యతల స్వీకరణ

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:**



కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆదివారం కొలగాని శ్రీనివాస్ మేయర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం పదవీ బాధ్యతలు చేపట్టారు. నగర ప్రజల ఆశీస్సులు, సహకారం వల్లే ఈ స్థానం దక్కిందని పేర్కొంటూ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ప్రజల త్రాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు విలీన గ్రామాల డివిజన్లలో రూ.49 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు పరిపాలనాపరమైన మంజూరుపై తొలి సంతకం చేశారు. మేయర్ పదవికి సహకరించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుతో పాటు జాతీయ,రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఐదేళ్లలో 66 డివిజన్ల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామని మేయర్ హామీ ఇచ్చారు. కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పాలకవర్గ సభ్యులు, అధికారులు మేయర్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు, పూల మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు ప్రజావాణి

### -కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:**

ప్రజల సమస్యల సత్వర పరిష్కారం కోసం జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమాన్ని యథావిధిగా సోమవారం నుంచి కొనసాగించ నున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు.ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఘనంగా పెద్దమ్మ పెద్ది రాజుల కల్యాణ మహోత్సవం

### - పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ, ప్రభాతవార్త:**



వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో పెద్దమ్మ పెద్ది రాజుల కల్యాణ మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కల్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేములవాడ నియోజక వర్గ ప్రజలందరినీ చల్లంగా చూడాలని ఈ సందర్భంగా ఆయన వేడుకున్నారు.

# హుజూరాబాద్ వార్త



## ఘనంగా మోలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి వేడుకలు...

**జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త;**

జమ్మికుంట పట్టణంలో ఆదివారం మోలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి వేడుకలు యూత్ కాంగ్రెస్ హుజూరాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మొహమ్మద్ దౌలత్ పాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మోలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి సజ్జాద్ మొహమ్మద్ మాట్లాడుతూ మోలానా అబుల్ కలాం ఆజాద్ దేశ స్వతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి అ ఖిలభారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అతి చిన్న వయసులో బాధ్యతలు చేపట్టి తనదైన శైలిలో స్వాతంత్ర ఉద్యమాన్ని ఉధృతపరిచాడనీ స్వాతంత్ర్య తర్వాత భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా నెహ్రూ క్యాబినెట్లో అనేక సంస్కరణలు తీసుకువచ్చి దేశం ఈరోజు ఇంత అభివృద్ధిలో ఉందంటే నాడు



మోలానా అబుల్ కలాం ఆజాద్ వేసిన బీజమే అని గర్వంగా చెప్పుకోవచ్చని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి సలీం, యూత్ కాంగ్రెస్ హుజూరాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పాతకాల రమేష్, ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి అజ్మత్, స్టార్ రఫీ, అయ్యుబ్, పాషా, సల్లు బాబా, ఆశ్రఫ్, హాజీ, రషీద్, జావీద్, అహ్మద్, ఫాకురుద్దీన్, గఫ్ఫార్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షుడిగా అవునూరి చంద్రమోళి..

**కమలాపూర్: ప్రభాత వార్త.** కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో రజక కులస్తులు ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం గ్రామంలోని రజక సంఘం భవనంలో నిర్వహించారు. నూతన కమిటీ అధ్యక్షుడుగా అవునూరి చంద్రమోళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. ఉపాధ్యక్షుడు అవునూరి నర్సయ్య, కోశాధికారి గుడికందుల మధు, ప్రధాన కార్యదర్శి గుడెల్లి రాజు, సహాయ కార్యదర్శి అవునూరి రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా, అవునూరి తిరుపతి తండ్రి మొగిలి, అవునూరి తిరుపతి తండ్రి చంద్రయ్య, అవునూరి రమేష్, అవునూరి శ్రీకాంత్, అవునూరి మహేందర్, లు ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు చంద్రమోళి మాట్లాడుతూ, "తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకుగాను సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపాడు. రజక సంఘం బలోపేతానికి కృషి చేస్తానని హామీ



ఇచ్చారు. సంఘ అభివృద్ధి, సామాజిక సంక్షేమం దిశగా కలిసికట్టుగా పని చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు హామీ ఇచ్చారు. అని అన్నారు. "సంఘం శ్రేయస్సు కోసం పని చేయడం మా బాధ్యత" అని నూతన అధ్యక్షుడు చంద్రమోళి అన్నారు. "సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని, సభ్యు లందరూ కలిసికట్టుగా పని చేయాలని" కోశాధికారి గుడికందుల మధు కోరుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

## ఘనంగా పి ఎస్ కే ఫౌండేషన్ చైర్మన్ సాత్విక్ జన్మదిన వేడుకలు...

**జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త;**




జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సత్య సాయి మానసిక వికలాంగుల పాఠశాలలో మానసిక వికలాంగుల విద్యార్థుల మధ్య ఆదివారం పి ఎస్ కే ఫౌండేషన్ చైర్మన్ పొనగంటి సాత్విక్ పటేల్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆయన జన్మదినం సందర్భంగా మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థులకు నూతనంగా టాయిలెట్స్ ను కట్టించి ఆయన తండ్రి పొనగంటి సంపత్ చేతుల మీదుగా ప్రారంభించారు. పి.ఎస్.కె ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది నిరుపేద కుటుంబాలకు ఆసరాగా నిలుస్తూ వారి ఆకలిని తీరుస్తున్న ఫౌండేషన్ చైర్మన్ పొనుగంటి సాత్విక్ పటేల్ కు పలువురు నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమాజంలో ఇలాంటి సేవ కార్యక్రమాల్లో యువత ముందుకు వస్తూ నిరుపేద విద్యార్థులకు అలాగే మానసిక వికలాంగుల సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరంగా ఉందని పొనగంటి సాత్విక్ తండ్రి పొనగంటి సంపత్ అన్నారు. పొనగంటి సాత్విక్ పటేల్ తన జన్మదిన వేడుకలను మానసిక వికలాంగుల విద్యార్థులతో జరుపుకొని వారికి అవసరాల నిమిత్తం ఎన్నో సహాయ సహకారాలు చేస్తూ పలువురి మన్ననలను పొందాడు. ఇప్పటి వరకూ పి.ఎస్.కె ఫౌండేషన్ చైర్మన్ సాత్విక్ ఆధ్వర్యంలో ఒక లక్ష మందికి పైగా నిరుపేదల ఆకలి తీర్చడం వారి అవసరాలకు నోట్ బుక్స్ పాఠ్యపుస్తకాలు ఇతర సామాగ్రి సమకూర్చడం లాంటి సేవ కార్యక్రమాలు చేయడం తండ్రిగా తనకు గర్వంగా సంతోషంగా ఉందనీ పొనగంటి సంపత్ అన్నారు. ముఖ్యంగా యువత సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొనగంటి మధు, శ్రీధర్ యువకులు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జయేందర్ గురుస్వామి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

తెలంగాణ శ్రీ అయ్యప్ప స్వామి సేవార్తి ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జమ్మికుంట అయ్యప్ప స్వామి సేవా సమితి అధ్యక్షులు సిరిమల్లె జయేందర్ ను ఎంపిక చేశారు. ఇటీవల హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అయ్యప్ప స్వామి సేవార్తి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులుగా వాకిటి భాస్కర రావు, ఉపాధ్యక్షులుగా సిరిమల్లె జయేందర్, కటకం మల్లేశం, రాంచందర్ షా, తుమ్మల నాగేంద్ర ప్రసాద్, రుద్రగోని వెంకటేశం గౌడ్, ప్రధాన కార్యదర్శిగా దురుగు మహంతి, మోహన్ రావు, కోశాధికారిగా వివిఆర్ఏ ప్రసాద్ లతో పాటు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.... రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయాల కార్యవర్గాలను ఐక్యం చేసి అయ్యప్ప స్వామి సేవా కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తామని తెలిపారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఐక్యవేదిక తరపున కార్యక్రమాలను రూపొందించు కుంటామని తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎంపికైనా జయేందర్ స్వామిని ఆదివారం జమ్మికుంట అయ్యప్ప స్వామి సేవా సమితి సభ్యులు ఆత్మీయంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో గురుస్వాములు మామిడాల మనోహార్ గురుస్వామి, ఇమ్మడి భాస్కర్ గురుస్వామి, ఒల్లాల భాస్కర్ గురుస్వామి, శ్యామల ప్రతాప్ రెడ్డి, స్వామిరెడ్డి, సిహెచ్. వెంకట్ రెడ్డి గురుస్వామి, ఎదులాపూరం అశోక్ గురుస్వామి, మురళి గురుస్వామి, దామోదర్ గురుస్వామితో పాటు పలువురు పాల్గొన్నారు. అధ్యాత్మిక గురువుగా ప్రసిద్ధి చెందిన సిరిమల్లె జయేందర్ గురుస్వామి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడం పట్ల పలు ఆలయాల చైర్మన్లతో పాటు జమ్మికుంట పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.



## కొత్తపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు..

**కమలాపూర్: ప్రభాత వార్త.**





కమలాపూర్ మండలం, కొత్తపల్లి గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్ హాజరై, గృహప్రవేశం చేసుకుంటున్నా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ, "గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారని, తర్వాత పది సంవత్సరాలు పరిపాలించిన కేసీఆర్ పేదలకు ఒక ఇల్లు కూడా కట్టించలేదని, నేడు మళ్లీ రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పేదల సొంతింటి కల నెరవేరిందని" తెలుపుతూ, "ఈ పేదల కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డి కి, మన నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ్ బాబు కి రుణపడి ఉండాలని" కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు డాక్టర్ రమేష్, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు. గృహప్రవేశం చేసుకుంటున్నా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత...

**జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త;**

మానేరు వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్ర మంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను జమ్మికుంట పోలీసులు పట్టు కన్నారు. ఆదివారం పోలీస్ సిబ్బందితో జమ్మికుంట పట్టణంలో పెట్రోలింగ్ చేస్తుండగా పట్టణంలోనీ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల వద్ద టీజి 02 ఎఫ్ టి ఆర్ 8433, ట్రాలీ టీఎస్ 02 ఈఈ 0722 నంబర్ గల ట్రాక్టర్ లో కోరపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ గొడుగు రమేష్ పై, విలాసాగర్ గ్రామానికి చెందిన ట్రాక్టర్ ఓనర్ రాచపల్లి తిరుపతి పై కేసు నమోదు చేసినట్లు సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టి వేత...

### కేసు నమోదు.

**వీణ వంక, ప్రభాత వార్త:** వీణ వంక మండలం లోని పోతిరెడ్డి పల్లి గ్రామ శివారులో అదే గ్రామానికి చెందిన ట్రాక్టర్ లో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండగా అటు వైపు గస్తీ కి వెళ్లిన పోలీస్ లకు ఎదురుకావడంతో పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ యజమాన్ని శంకర్, డ్రైవర్ బొంగోని రమేష్ లో కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆవుల తిరుపతి ఆదివారం తెలిపారు.

# గన్‌మెన్, సీఐపై చర్యలు తీసుకోవాలి

**-ఎస్సీ కమిషన్ సభ్యునికి న్యాయవాది వినతి**

**-డీజీపీ, ఐజీకి కూడా ఫిర్యాదు**

గోదావరిఖని, ప్రభాతవార్త:

తనపై అకారణంగా దాడి చేసి పరువు నష్టం కలిగించారని ఆరోపిస్తూ వన్‌టౌన్ సీఐ, గన్‌మెన్‌పై చర్యలు తీసుకోవాలని గోదావరిఖని న్యాయవాది మార్కాపురి తిలక్ జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు ఎన్టీపీసీ జ్యోతి భవన్‌లో ఆయనను కలిసి వివరాలు అందజేశారు. ఈ నెల 10న కోర్టు విధులు ముగించుకుని ఎల్‌బీ నగర్‌లోని తన నివాసానికి వెళ్తుండగా వన్‌టౌన్ సీఐ ఇంద్రసేన రెడ్డి సమక్షంలో గన్‌మెన్ ప్రవీణ్ తనపై దాడి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తన క్లయింట్‌కు సంబంధించిన రూ.47,500 నగదు స్వాధీనం చేసుకుని, మొబైల్ ఫోన్, ద్విచక్రవాహనాన్ని కూడా తీసుకున్నారని ఆరోపించారు. అంతేకాక తన మొబైల్‌లోని కాల్‌లిస్ట్ నంబర్లకు ఫోన్ చేసి 'ఎన్నికల డబ్బులు పంచుతున్నాం, ఎల్‌బీ నగర్ సీపీఐ జెండా వద్దకు రండి' అంటూ అపోహలు కల్పించారని తెలిపారు. దీంతో తన ప్రతిష్టకు భంగం



కలిగిందని పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో తనకు మద్దతుగా వచ్చిన న్యాయవాదులతో సీఐ అనుచితంగా ప్రవర్తించారని కూడా ఫిర్యాదులో తెలిపారు. గత 10 రోజులుగా సంబంధిత అధికారులను కలిసి చర్యలు కోరినా స్పందన లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విషయాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కమిషన్ సభ్యుడు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మేడ చక్రపాణి, అసంపల్లి రవీందర్, కొప్పుల నరేష్, సాగర్, శ్రీకాంత్, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

# కమ్యూనిస్ట్ పార్టీ ప్రథమ మహాసభకు వందేండ్లు

**-ఈనెల 27న హైదరాబాద్‌లో బహిరంగ సభ**

గోదావరిఖని, ప్రభాతవార్త:



భారత కమ్యూనిస్ట్ పార్టీ ప్రథమ మహాసభకు వందేళ్లు పూర్తైన సందర్భంగా ఈనెల 27న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు తెలిపారు. సభను విప్లవ శ్రేణులు, కమ్యూనిస్ట్ సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఐ కృష్ణ, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గోదావరిఖనిలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ 1925లో భారత కమ్యూనిస్ట్ పార్టీ తన తొలి మహాసభ నిర్వహించుకుని దేశ రాజకీయాల్లో కొత్త దిశను చూపిందన్నారు. బ్రిటిష్ వలస పాలన, సామంత వ్యవస్థల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఎర్రజెండా ప్రజలకు పోరాట స్ఫూర్తిని నూరిపోసిందని పేర్కొన్నారు. మీరట్, కాన్పూర్ కుట్ర కేసుల వంటి అణచివేతలను ఎదుర్కొంటూ కమ్యూనిస్ట్ ఉద్యమం ముందుకు సాగిందని గుర్తుచేశారు. ఎర్రజెండా నాయకత్వంలో భూ పోరాటాలు, కార్మిక ఉద్యమాలు, గిరిజనరైతాంగ పోరాటాలు, మహిళా ఉద్యమాలు సాగాయని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా లక్షలాది పేదలను సంఘటితం చేసి "దున్నేవానికే భూమి" నినాదంతో భూ సమస్య పరిష్కారాన్ని ముందుకు తీసుకువచ్చిందన్నారు. నక్సల్బరీ ఉద్యమం అనంతరం 1969 ఏప్రిల్ 22న సీపీఐ (ఎంఎల్) పార్టీ ఆవిర్భవించిందని, తదనంతరం శ్రీకాకుళం, గోదావరి లోయ ప్రాంతాల్లో విప్లవ పోరాటాలు కొనసాగాయని వివరించారు. వందేళ్ల కమ్యూనిస్ట్ ఉద్యమ అనుభవాలను సమీక్షించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో పెరుగుతున్న ఫాసిస్టు ధోరణులను ఎదుర్కొనే దిశగా ఈ సభ కీలకమని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఐఎఫ్‌టీయూ నాయకులు జీ మల్లేశం, ఎం కొమరయ్య, ఎస్ ప్రసాద్, చింతల శేఖర్, రేణుకుంట్ల సదానందం, ఎడ్ల రవికుమార్, కే ధర్మేందర్, రాయపోచం, సంతోష్, అన్వేష్, బి శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ.హెచ్.ఎస్‌లో ఉద్యోగుల వాటాపై స్పష్టత ఇవ్వాలి

**పీఆర్టీయూ టీఎస్ పునర్నిర్మాణ రాష్ట్ర కన్వీనర్ కర్రు సురేష్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఉద్యోగ, ఉపాధ్యాయులు కోరుకున్నట్లుగా అందరికీ ఆమోదయోగ్యమైన ఎంప్లాయి హెల్త్ స్కీం (ఈ.హెచ్.ఎస్)ను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని పీఆర్టీయూ టీ.ఎస్ పునర్నిర్మాణ రాష్ట్ర కన్వీనర్ కర్రు సురేష్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రతిపాదించిన మూలవేతనంలో 1.5 శాతం వాటా చెల్లింపు నిబంధనపై క్షేత్రస్థాయిలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని పేర్కొన్నారు. దీనికి బదులుగా అందరి నుండి సమానంగా రూ. 500 వాటా తీసుకొని, కేంద్ర ప్రభుత్వ హెల్త్ స్కీం రేట్ల ప్రకారం ఏ కార్పొరేట్ ఆసుపత్రిలోనైనా నగదు రహిత చికిత్స అందేలా చూడాలని కోరారు. ప్రభుత్వం ఈ పథకంపై చిత్తశుద్ధితో ఉందని భావిస్తున్నామని, అయితే కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా, ఉద్యోగుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని తక్షణమే అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లన్నకు సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి నూతన మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన నూగిళ్ల మల్లన్నను 5వ వార్డు కౌన్సిలర్ గుజ్జుల కుమార్ ఆదివారం చైర్మన్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా నూగిళ్ల మల్లన్నకు శాలువా కప్పి, పూలబొకే అందజేసి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. 5వ వార్డు అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండ లింగారావు, పిడుగు సంపత్, తాటికొండ నరేష్, సతీష్, లక్ష్మినారాయణ, ప్రసాద్, రాజేందర్ సింగ్ తదితరులున్నారు.

## సర్పంచ్ చిన్నాన్న కుటుంబాన్ని పరామర్శించిన మల్లన్న చైర్మన్

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ సతీష్ చిన్నాన కనికిరెడ్డి బాపు ఇటీవల గుండెపోటుతో మరణించగా అతను చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య పరామర్శించి వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తన ప్రగాఢ సానుభూతి తెలిపారు చైర్మన్ తో వార్డ్ సభ్యులు రాపెల్లి రాజయ్య కుటుంబ సభ్యులు మృతుని భార్య, కుమారుడు, కూతురు, అల్లుడు ఉన్నారు.



# పెద్దపల్లి వార్త

## శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి ఆలయంకు సీసీ కెమెరాలు వితరణ

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సిసి కెమెరాలు ఏర్పాటుకై సీసీ కెమెరాల సామాగ్రిని అందజేసిన ముకుంద మల్టీస్పెషల్టి ఆసుపత్రి కరీంనగర్ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ గ్రామ సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు తొగరు శ్రీనివాస్, ఉప సర్పంచ్ జె కె యాదవ్, వార్డు సభ్యులు కల్లేపల్లి మహేందర్, రాజన్నల ఎల్లయ్య, సింగిల్ విండో డైరెక్టర్ ఉయ్యాల వెంకటేష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు గడ్డమీది శ్రీనివాస్, బిఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి మద్దెల నరేష్, బిజెపి నాయకులు కొక్కుల భద్రయ్య, బిఆర్ఎస్ నాయకులు సంకేండ్ల లక్ష్మీనరసయ్య, ఆశాడపు రవీందర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయరమణారావుకు ఆత్మీయ సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావుకి ఆత్మీయ సన్మాన మహోత్సవం నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ ఉప్పు స్వరూప రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అంతకుముందు వార్డులో డాక్టర్ కేవీ రావు జ్ఞాపకార్థం నిర్మించనున్న కమాన్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. వార్డుకు వచ్చిన ఎమ్మెల్యేకు ప్రజలు, మహిళలు ఘనస్వాగతం పలకగా, కౌన్సిలర్ దంపతులు ఆయనను శాలువాతో కప్పి ఆత్మీయంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నుగ్గిళ్ల మల్లయ్య, కౌన్సిలర్లు శ్రీకాంత్, కొమ్ము సుధాకర్, అమ్రేశ్, మొలుగూరి కమల్, గుజ్జుల కుమార్ తో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలున్నారు.

## రాజ్యసభ సీట్లు బీసీలకు కేటాయించాలి

**-బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణలో ఖాళీగా ఉన్న రాజ్యసభ స్థానాల్లో సామాజిక న్యాయం పాటిస్తూ ఒక సీటును బీసీలకు కేటాయించాలని బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన వెనుకబడిన వర్గాలకు సముచిత స్థానం కల్పించాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు. పార్టీకి నమ్మినబంటుగా ఉంటూ బీసీల గొంతుకగా నిలిచిన బాల్కొండ మాజీ ఎమ్మెల్యే, టీజీ ఎండీసీ చైర్మన్ ఈరవత్రి అనిల్‌కు ఈ అవకాశం కల్పించాలని ఏఐసీసీ అధిష్టానాన్ని కోరారు. అలాగే తెలంగాణ నుంచి భర్తీ చేసే రెండు రాజ్యసభ సీట్లను స్థానికులకే కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# శంభు స్వామి జాతర కు పోటెత్తిన భక్తులు

**ఘనంగా శంభు స్వామి జాతర**
**ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా**
**పోలీసుల ప్రత్యేక చర్యలు**
**శివ కేశవులను దర్శనం**
**చేసుకున్న భక్తులు**



చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని శంభు స్వామి జాతరకు భక్తులు పోటెత్తారు శివ కేశవులను దర్శనం చేసుకునేందుకు ఉదయం నుండే



భారీకేలలో బారులు తీరారు జాతర మహోత్స వాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిం చారు భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు చొప్పదండి పట్టణంలోని శివకేశవ ఆలయ ప్రాంగణంలో శంభు స్వామి జాతర మహోత్స వాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు ఉదయం నుండి భక్తులు శివకేశవ ఆలయంలో శివుడు కేశవులను దర్శనం చేసుకుని స్వామివారి కృపకు పాత్రులు అయినారు ఆలయ అర్చకులు జనగామ రాఘవా చార్యులు జనగామ సత్యనారాయణ చార్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వచనాలను అందజేశారు చొప్పదండి మండలం తో పాటు పక్క మండలాల భక్తులు కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వివేకానంద యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లను చేశారు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ ఐదో వార్డ్ కౌన్సిలర్ వడ్లూరి అనూష శ్యామ్ కుమార్ ను జాతరలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు వచ్చినభక్తులకు అన్ని సౌకర్యాలను కల్పించారు ట్రాఫిక్ ఇబ్బందులు కలవకుండా ఎస్సై నరేష్ రెడ్డి చర్యలు తీసుకున్నారు

# చొప్పదండి వార్త

## శంభు స్వామి జాతరలో చలివేంద్రం ఏర్పాటు

చొప్పదండి ప్రభాతవార్త:




చొప్పదండి పట్టణంలోని శివకేశవ ఆలయం లో నిర్వహించిన శంభు స్వామి జాతరకు భక్తులు పోటెత్తారు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు ఈ మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ ఐదవ వార్డు కౌన్సిలర్ వడ్లూరి అనూష శ్యామ్ సుందర్ దంపతుల ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి భక్తులకు ఎండ తాపం నుండి సేద తీరేలా చేశారు జాతర మహోత్సవానికి చొప్పదండి మండలం తో పాటు పక్క మండలాల భక్తులు కూడా పాల్గొన్నారు అందరికీ మంచినీటి సౌకర్యాన్ని కల్పించారు ఈ సందర్భంగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సూచన మేరకు శంభుస్వామి జాతరలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు

## ఘనంగా చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ

**మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్**

గంగాధర,ప్రభాత వార్త :



మండలం లోని గర్షకుర్తి గ్రామంలో నిర్మించిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆదివారం రోజున ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మాట్లాడుతూ.... భూమికోసం భుక్తికోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ కీలక పాత్ర పోషించారని భూస్వాముల అరాచకాలకు ఎదురొడ్డి రైతాంగానికి న్యాయం సాధించేందుకు ప్రాణాలర్పణతో పోరాడిన వీరనారిగా నిలిచారని పేర్కొన్నారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిస్టాపూర్ గ్రామంలో జన్మించిన ఐలమ్మ, 1940-44 కాలంలో దొరల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఎర్రజెండా ఎగురవేసి పోరాట బాట పట్టినట్లు గుర్తుచేశారు. "ఈ భూమి నాది, పండించిన పంట నాది" అనే నినాదంతో తన భూమి కోసం చివరివరకు పోరాడిన ధైర్యవంతురాలని కొనియాడారు. సర్పంచ్ చిందం ఆ న్జనేయులు, ఉప సర్పంచ్ దాది లావణ్య హరీష్,కాసారం సర్పంచ్ వేముల జ్యోతి దామోదర్,తాడిజెరి సర్పంచ్ రాజిరెడ్డి,మాజీ ఎంపీటీసీ తడిగోప్పుల రమేష్,జిల్లా రజక సన్ఘ అధ్యక్షులు రాచకొండ నరేష్,లింగంపల్లి అనిల్, చంద్రయ్య, శంకరయ్య, భూచ్చయ్య,ఆంజనేయులు,తిరుపతి,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## బలవంతపూర్ లోమానసిక సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండలం బలవంతప్పుర గ్రామానికి చెందిన కొను బక్కయ్య (53) అనే వ్యక్తి గత కొన్నాళ్లుగా మానసిక వేదన తట్టుకోలేక పలుమార్లు ఆత్మహత్య యత్నానికి పాల్పడగా, శనివారం రాత్రి నుంచి కనిపించకుండా పోయి, ఆదివారం ఉదయం గ్రామంలోనే ఒక హార్వెస్టర్కు నైలాన్ తాడుతో ఉరివేసుకొని చనిపోయినాడని , అతని భార్య రాజేశ్వరి ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు,

## అక్రమంగా వరద కాలువ మట్టిని తరలిస్తున్న టిప్పర్ల పట్టివేత

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల మండలం రాంపూర్ గ్రామ శివారు లోని ఐకెపి ధాన్యం కొనుగోలు సెంటర్ సమీపంలో వరద కాలువ వద్ద శనివారం రాత్రి అక్రమంగా ఎ లాంటి అనుమతులు లేకుండా మొరం తరలిస్తున్నరన్న సమాచారం మేరకు, 3 టిప్పర్లు, మట్టిని తోడేందుకు ఉపయోగిస్తున్న జెసిబి ని పట్టుకున్నట్లు,ఇరిగేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ అరుణ్ కుమార్ ఆదివారం రోజు సదరు సంఘటనపై చర్యలు తీసుకోవాలని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.

## మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దంపతులకు సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:



పురపాలక సంఘం వైస్ చైర్ పర్సన్ గా ఎన్నికైన దంపతులను బాల్యమిత్రులు ఘనంగా సన్మానించారు ఈ మేరకు నిర్మల మానస గంగయ్య గౌడ్ లో మున్సిపల్ ఎన్నికలలో దారిలో నిలిచి 14వ వార్డు నుండి మెజార్టీతో గెలిచి పురపాలక సంఘం వైస్ చైర్ పర్సన్ గా నియామకం అయ్యారు ఈ నేపథ్యంలో బాల్యమిత్రులు సుమారు 50 మందికి పైగా ఆ దంపతులను ఘనంగా సన్మానించి పాత జ్ఞాపకాలను స్మరించుకున్నారు.

## ఘనంగా వరల్డ్ థికింగ్ డే

భూపాలపల్లి, ఫిబ్రవరి22, ప్రభాతవార్త

స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫౌండర్ రాబర్ట్ స్టీఫెన్ స్మిత్ బెడన్ పావెల్ జన్మదినంను పురస్కరించుకొని భూపాలపల్లి ఏరియాలో వరల్డ్ థికింగ్ డేను నిర్వహించారు. భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ భూపాలపల్లి ఏరియా ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏరియా ఇంచార్జ్ జీఎం బిక్షమయ్య జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కౌట్ అండ్ గైడ్స్ లో చేరటం వలన క్రమశిక్షణ, దేశభక్తి పెంపోందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావన్‌కుమార్, క్లర్క్ శివ, లీడర్ శ్రీనివాసరావు, రాజమౌళి, స్వామి, తిరుపతి, సూర్య, రమేష్ తదితరులు పాల్గోన్నారు.

## మృతుని కుటుంబసభ్యులను పరామర్శించిన సత్యప్ర సన్నా రెడ్డి

రామడుగు, ప్రభాతవార్త :



రామడుగు మండలంలోని తిరమలాపూర్ గ్రామ మాజి సర్పంచ్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కట్ల శంకర్ రెడ్డి శనివారం రోజున మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న వెంకటరాం రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తిరుమల పూర్ గ్రామానికి కట్ల శంకర్ రెడ్డి 1971 నించి 1995 వరకు వరుసగా 25 ఏళ్లసర్పంచ్ గా కొనసాగర ని తరువాత 2001 నుంచి 2006 వరకు సర్పంచ్ గా తిరుమలాపూర్ గ్రామానికి సేవ చేశరన్నారు. శంకరన్న మృతి కాంగ్రెస్ పార్టీ కి గ్రామానికి తీరని లోటని అన్నారు,ఈ కార్యక్రమంలో తాడిజెర్రి సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాజిరెడ్డి,గంగాధర మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుచ్చన్న, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష ్మణ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్ల శంకరన్న తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ గేట్ తాళం పగలగొట్టినవారిపై కేసు నమోదు

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల మండలంలోని లంబాడి పల్లి గ్రామపంచాయతీ గేటు తాళాన్ని శనివారం రాత్రి 11 గంటల సమయంలో పగలగొట్టి, అక్రమంగా ప్రవేశించి ఆపై చనిపోయిన కుక్క కళేబరాన్ని అందులో వేసి అట్టి విషయాన్ని లంబాడిపల్లి వాట్సాప్ గ్రూప్ లో పెట్టి ప్రచారం చేశారని ఆదివారం గ్రామ కార్యదర్శి లెక్కల శౌరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గోనపల్లి మధు, ఎం, డి ఆరిఫ్ ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు,

# వైభవంగా శ్రీ మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్టాపన

## పూజలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి ప్రభాతవార్త:





చందుర్తి మండల కేంద్రంలో ప్రజల విరాళాలతో నూతనంగా నిర్మించిన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది, ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అది శ్రీనివాస్ మాట్లాడుతూ దాతలు, గ్రామస్తుల సహాయంతో ఆలయ నిర్మాణాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు, ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చిన గ్రామపంచాయతీ పాలక వర్గం, గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న ఎన్నారైలను అభినందించారు. సనాతన ధర్మ రక్షణతో పాటు, ఆధ్యాత్మిక చింతన ను పెంపొందించేల ఆలయ నిర్మాణం చేపట్టారన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని ప్రజలు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉంటూ, రైతులకు సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు పండలన్నారు, విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంతో చందుర్తిలో పండుగ వాతావరణం నెలకొంది, ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులి సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి గ్రామ శాఖ అధ్యక్షులు దారం రామచంద్రం, నాయకులు గొట్టే ప్రభాకర్, మోతె రాములు, మోతె బాబు, బొజ్జ మల్లేశం, చిలుక భూమేష్ పోతురాజు రవి ఆలయ కమిటీ సభ్యులు కత్తి తిరుపతి పులి నారాయణ, గుగ్గిళ్ల గంగాధర్, మర్రి మల్లేశం తదితరులు పాల్గొన్నారు..

# వేములవాడ వార్త

## మూడేళ్లుగా కుంటలోనే నిరుపయోగంగా బోరు మోటార్

### -అధికారుల కళ్ల ముందే ప్రజాధనం వృథా

ప్రభాత వార్త కోనరావుపేట:



కోనరావుపేట మండల కేంద్రంలోని బస్టాండ్ పక్కన ఉన్న కుంటలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోరు మోటార్ మూడేళ్లుగా నిరుపయోగంగా పడి ఉం డటం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. ప్రతిరోజూ అదే మార్గంలో తిరిగే మండల పరిషత్ అధికారులు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు ఈ పరిస్థితిని గమనిస్తున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో ఆగ్రహం రగుల్చుతోంది. గత ప్రభుత్వం ఆడిటోరియం నిర్మాణం కోసం ఈ బోరు మోటార్‌ను అమర్చింది. అయితే భారీ వర్షాల కారణంగా పైపులు కుంటలోకి కొట్టుకుపోయి మోటార్ పనికిరాని స్థితికి చేరింది. అప్పటి నుంచి ఇప్పటివరకు దాన్ని పైకి తీయకపోవడం, మరమ్మతులు చేపట్టకపోవడం ప్రజాధనాన్ని వృథా చేసినట్టేనని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవి సమీపిస్తున్న వేళ నీటి ఎద్దడి ముప్పు ముందున్న తరుణంలో ఈ బోరు మోటార్‌ను పునరుద్ధరించి వినియోగంలోకి తీసుకురావడం అత్యవసరమని గ్రామస్తులు అంటున్నారు. బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులకు, గ్రామ ప్రజలకు తాగునీటి అవసరాలు తీర్చగల సామర్థ్యం ఉన్న ఈ సదుపాయం ఇలాగే నిరక్ష్యానికి గురికావడం విచారకరమని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బోరు మోటార్‌ను వెంటనే సరిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని గ్రామస్థులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

## రామారావుపల్లిలో మెగా వైద్య శిబిరం

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం రామారావుపల్లి గ్రామంలో కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించారు, గ్రామ సర్పంచ్ నరాగుల వాణిగంగస్వామి ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు, ఈ మెగా వైద్య శిబిరంలో సుమారుగా 160 మందికి బిపి, జిఆర్బిఎస్, ఈసీజీ పరీక్షలను డాక్టర్ విద్యా ప్రకాష్ నిర్వహించారు, ఆరోగ్యంపై తీసుకోవలసిన సలహాలు, జాగ్రత్తలను వివరించారు, ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వాణిగంగస్వామి మాట్లాడుతూ కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వారు నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారుగ్రామంలో వైద్య శిబిరాన్ని నిర్వహించిన యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కొమ్మ సాగర్, సిబ్బంది కిరణ్, కరుణాకర్, దాసరి శ్రీకాంత్ గ్రామస్తులు పాల్గొ న్నారు.

## నేటి నుండి వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలంలో ఇటీవల గెలుపొందిన గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు సోమవారం నుండి శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు చందుర్తి ఎంపీడీవో రాధ తెలిపారు. మొదటి విడతగా ఈనెల 23వ తేదీ నుండి 27వ తేదీ వరకు ఐదు రోజులు శిక్షణ తరగతులను ఉదయం పదిగంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు చందుర్తి రైతు వేదికలో శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు, అలాగే మార్చి నాలుగవ తేదీ నుండి ఎనిమిదో తేదీ వరకు రెండో విడత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని వార్డు సభ్యులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

## పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్


వేములవాడ రూరల్ ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని నూకలమర్రి గ్రామంలో జరుగుతున్న పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అందులో భాగంగా నూకలమర్రి గ్రామానికి చెందిన వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకుల బరుణం శ్రీనివాస్ మరియు మాజీ సర్పంచ్ పిట్టల వెంకటేష్ కుమార్ మాజీ ఎంపిటిసి బొడ్డు రాములు మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రోమాల ప్రవీణ్ కుమార్ సోమినేని బాలు తదితరులు పాల్గొన్నారు

## కలాం పురస్కారం అందుకున్న సిరిసిల్ల బిడ్డ సెపక్టాబాల్ కెప్టెన్ ఎడపల్లి అనిల్

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:




వేములవాడ రూరల్ మండలంలోని చెక్కపల్లి గ్రామానికి చెందిన ఎడపల్లి అనిల్ క్రీడారంగంలో విశేష ప్రతిభ చెక్కపల్లి క్రీడాకారునికి అరుదైన గౌరవం దక్కింది హైదరాబాద్ హైటెక్స్ వేదికగా యాక్ట్ నౌ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఏపీజే అబ్దుల్ కలాం స్పోర్ట్స్ అవార్డ్స్ ప్రధానోత్సవం కన్నుల పండుగగా సాగింది వివిధ రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రముఖులకు ఈ వేదికపై పురస్కారాలను అందజేశారు ఈ కార్యక్రమంలో సెపక్టాబాల్ క్రీడలో భారత జట్టు కెప్టెన్ గా విశేష సేవలు అందిస్తున్న ఎడపెల్లి అనిల్ ను ఏపీజే అబ్దుల్ కలాం ఎక్సలెన్స్ అవార్డు వరించింది చిన్నతనం నుంచే క్రీడలపై మక్కువ పెంచుకున్న అనిల్ అంతర్జాతీయ వేదికలపై దేశ కీర్తిని దిశ దిశల చాటుతున్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు

## పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### -రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రుద్రంగి ప్రభాత వార్త :

పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రుద్రంగి మండల కేంద్రంలో లక్కాకుల ప్రసాద్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంబించారు. అనంతరం ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల దంపతులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండి నారాయణ, ఏఎంసి చెర్మెన్ చెలుకల తిరుపతి, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య నాయకులు కొమిరె శంకర్, తర్రె లింగం, ఎర్రం గంగనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## పాడి రైతు పొట్ట కొట్టిన పగటి దొంగలు

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో శనివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో పాడి రైతు తన మేకలకు, గొర్లకు మాత కోసం ప్రతి రోజు వాటిని మేపటానికి యధావిధిగా బయలుదేరి వాటిని ఓదెల నుండి పొత్కపల్లి దారిలో మారుతి ఫంక్షన్ హాల్ దాటిన తర్వాత మేకలు గొర్లు పాత మేస్తున్న వాటిని గమనించిన గుర్తుతెలియని వ్యక్తులు బైక్ మీద వచ్చి మేతకు వచ్చిన గొర్రెపోతుల ను సంచిలో వేసుకుని దొంగిలించారు ఇంత దారుణానికి ఓడిగట్టి పాడి రైతు పొట్ట కొట్టిన పగటి దొంగల ఆచూకీ తెలిసినచో కింద ఫోన్ నెంబర్ :7569398558, సంప్రదించాలని వారు కోరినారు


# రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్న మాజీ జెడ్పీటీసి



రామగిరి ప్రభాతవార్త: రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన గుండా సత్తయ్యకు కరీంనగర్ లోని ప్రైవేట్ హాస్పిటల్ అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరమని తెలిసిన వెంటనే మాజీ జడ్పీటీసి, లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి స్పందించి స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అత్యవసర సమయంలో చేసిన ఈ రక్తదానం ద్వారా ఒక ప్రాణాన్ని కాపాడే అవకాశం ఉంటుందని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు గంట వెంకటరమణారెడ్డి ను అభినందిస్తూ, వారి సేవా భావాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, రక్తదానం మహాదానం అని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ తరచూ రక్తదానం చేయాలని సూచించారు. ఒక యూనిట్ రక్తం ద్వారా పలువురికి ప్రాణరక్షణ సాధ్యమవుతుందని, ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, ప్రసవాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో రక్తం అత్యంత అవసరమని తెలిపారు. ప్రత్యేక సందర్భాలను సేవా దినాలుగా మార్చుకుని రక్తదానం చేయాలని, సమాజంలో రక్తదానం పై అవగాహన పెంపొందించాలని పిలుపునిచ్చారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం నాగపల్లి గ్రామ సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ ఆదివారం పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. నాగ పెల్లి గ్రామానికి చెందిన సుప్ప అభిలాష్ వివాహం పన్నూర్ లోని సాయిరాం గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరగా నూతన వధూవరును ఆశీర్వదించారు. అలాగే రాజాపూర్ గ్రామానికి చెందిన మాటేటి రవి సహస్రాల వివాహం బేగంపేట ఎక్స్ రోడ్ శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరగగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట మాజీ ఉప సర్పంచ్ చిట్టంపల్లి అనిల్, మాటేటి మధునయ్య, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ప్రజా వాణి


జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిలిచిన ప్రజావాణి కార్యక్రమం తిరిగి ఈనెల 23 సోమవారం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణిని యథా తథంగా నిర్వహించి వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులు నేరుగా స్వీకరిం చనున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే చింతకుంట

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో ఆదివారం శ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవం, శివాలయంలో కలష్య ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే విజయరమణా రావు ని శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్, ఉప సర్పంచ్ దావు సంపత్ రెడ్డి, మెండ తిరుపతి, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టం హన్మంత రెడ్డి, బొట్ల వెంకటేష్, మెండ పోశాలు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి ఆవాస విద్యార్థులకు స్కాలర్షిప్‌లు పంపిణీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




సేవాభారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాస విద్యార్థులకు కెనడాలో నివాసముంటున్న వైద్య దంపతులు రూ. 42,000 స్కాలర్షిప్లను అందజేశారు. కెనడా లో వైద్యవృత్తి లో ఉన్న డా. తాటి పెల్లి అనురాగ్ డా. హారిక దంపతులు ఆవాసం లో విద్యను అభ్యసిస్తున్న 12 మంది మెరిట్ విద్యార్థులకు రూ.3500 చొప్పున మొత్తం రూ.42 వేలను కరీంనగర్ కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కట్కం శ్రీనివాస్ ద్వారా ఆవాసం కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ నిరుపేద విద్యార్థుల కోసం గత 32 సంవత్సరాలుగా విలువలతో కూడిన విద్యను అందిస్తూ ఉత్తమ పౌరులు గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న వాల్మీకి ఆవాసానికి తమ వంతు చేయూతను అందించాలనే ఉద్దేశంతో నిరుపేద విద్యార్థులకు స్కాలర్షిప్ ను అందించడం జరిగిందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వైకుంఠధామంలో స్నాన ఘట్టాల ఏర్పాటు, బెంచీల వితరణ

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం తేలు కుంట గ్రామంలో ఆదివారం కోడూరి రాజమ్మ స్మారకర్థం వైకుంఠధామం లో స్నాన ఘట్టాలు ఏర్పాటు, బెంచీలను వితరణ చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణా రావు పాల్గొని, ప్రారంభిం చారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్‌కుమార్, ఉప సర్పంచ్ దావు సంపత్ రెడ్డి, పాలకవర్గం ఆధ్వర్యంలో వైకుంఠధామం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కోడూరి రాజమ్మ భర్త కొమరయ్య, కుమారుడు కోడూరి రవి గౌడ్, వాణి, భూసారపు శ్రీధర్ గౌడ్, జోష్న, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## గోవుల యజమానులతో నేడు సమావేశం

మంథని ప్రభాతవార్త:



మంథని పట్టణ గోవుల యజమానులతో నేడు సోమ వారం మున్సిపల్ కార్యాల యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ , వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం 11.00 గంటలకు మంథని మున్సిపల్ కార్యాలయములో ఏర్పాటు చేసే ఈ సమావేశానికి గోవుల యజమానులు తప్పకుండా హాజరు కావాలని వారు కోరారు. లేని పక్షంలో గోవులను గోశాలకు తరలించబడతాయి అని తెలిపారు. అదేవిధంగా రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మంథని పట్టణ ప్రజలు నీటిని వృధా చేయకుండా నల్లాల నుండి నీటిని పట్టుకున్న తరువాత టాప్స్ ఆఫ్ చేసుకొని పొదుపుగా వాడుకోవాలని వారు కోరారు.

## పసిపాప మృతి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

మంథని ప్రభాతవార్త;

నాగర్ కర్నూలు జిల్లా కొమ్మెర గ్రామంలో రజక, మహిళల పై దాడి చేసి 2 నెలల పసిపాప ను చంపిన వారిని కఠినంగా శిక్షి ంచాలని మంథని రజక సంఘం నేతలు పోతరాజు సమయ్య, కొల్లూరి రాజయ్య, సమ్మయ్య, పైడాకుల నాగరాజు, పోతరాజు శ్రీనివాస్, కొండపర్తి శంకర్ లు ఆదివారం ఒక ప్రకటన డిమాండ్ చేశారు. ఈనెల 19వ తేదీన నాగర్ కర్నూలు జిల్లా కొమ్మెర గ్రామంలో జరిగిన మల్లన్న జాతరలో రజకులు దేవాలయాలంలో దర్శనానికి వెళుతుంటే అపడంతో, గణేష్ అనే రజకుడు మేము ఎందుకు వెళ్లకూడదు అని అడిగినందుకు అక్కడే ఉన్న నలుగురు రజక మహిళలపై సర్పంచ్ ఆదేశానుసారంతో శ్రీనివాస్ రెడ్డి, సతీష్ రెడ్డిలు విచక్షణారహితంగా దాడి చేసి రెండు నెలల పసిపాపను కాళ్లతో తన్ని చంపారని ఆరోపించారు. రజక మహిళల పై దాడి చేయడం తోపాటు పసిపాప చంపిన వారిపై పోలీసులు కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సంఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్సై ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం తక్షణం స్పందించి బాధితులకు న్యాయం చేస్తూ చర్యలు తీసుకోకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## మావోయిస్టు అగ్రనేత మల్లా రాజిరెడ్డి లొంగుబాటు

మంథని ప్రభాతవార్త:



మంథని మండలం శాస్త్రులపల్లి గ్రామానికి చెందిన మావోయిస్టు అగ్రనేత కేంద్ర కమిటీ పొలిట్ బ్యూరో మెంబర్ మల్లా రాజిరెడ్డి అలియాస్ సత్తన్న, సాయన్న, ఆదివారం హైదరాబాదులో మావోయిస్టు చీఫ్ దేవ్ జీ తో కలిసి ఎస్ఐబి పోలీసుల ముందు లొంగిపోయారు. రాష్ట్రంలో భద్రతా పరంగా కీలక పరిణామం చోటు చేసుకుంది. మావోయిస్టు అగ్రనేత మల్లా రాజిరెడ్డి ఆదివారం రాష్ట్ర పోలీసుల ఎదుట లొంగుబాటు అయ్యారు. రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారుల సమక్షంలో ఆయన అధికారికంగా లొంగుబాటు అయినట్లు పోలీసు వర్గాలు వెల్లడిం చాయి. దీర్ఘకాలంగా మావోయిస్టు ఉద్యమంలో కీలక బాధ్యతలు నిర్వహించిన మల్లా రాజిరెడ్డి, వివిధ ప్రాంతాల్లో పార్టీ కార్యకలాపాల నిర్వహణ, వ్యూహాల అమలు వంటి అంశాల్లో ప్రముఖ పాత్ర పోషించారు ఆయనపై పలు కేసులు నమోదై ఉన్నాయి

# ధర్మపురి వార్త

# దేవాలయాల అభివృద్ధి కోసం కృషి చేస్తాను

## రాష్ట్రమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త:





దేవాలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వ పక్షాన తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండలంలోని దోనూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామ దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొని పూజలు నిర్వహించారు. అలాగే కాంపౌండ్ వాల్ కోసం రూ.5 లక్షలు నిధులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ధర్మపురి క్షేత్రంలోని గోదావరి నది ఒడ్డున నూతనంగా నిర్మించిన గంగమ్మ తల్లి ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దేవాలయానికి కాంపౌండ్ వాల్ నిర్మాణంతోపాటు బోరు బావి ఏర్పాటు కోసం నిధులు సమకూర్చాలని మంత్రిని కోరగా, వెంటనే స్పందించిన మంత్రి వాటికోసం నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధి కోసం భక్తులు సైతం సహకరించాలని సూచించారు. ధర్మపురి క్షేత్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న భీమయ్యకు పరామర్శ

గొల్లపల్లి, ప్రభాతవార్త:



అనారోగ్యంతో బాధపడుతున్న మండలం లోని భీమరాజుపల్లి గ్రామానికి చెందిన బొమ్మెన భీమయ్యను మంత్రి సతీమణి కాంతకుమారి ఆదివారం పరామర్శించారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందిన భీమయ్య ప్రస్తుతం ఇంటి వద్ద వైద్యం పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి సతీమణి కాంతకుమారి, సాక్షి ధర్మపురి ఆర్సి ఇంచార్జ్ బొమ్మన కుమార్ తండ్రి అయిన భీమయ్యను స్వయంగా కలిసి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఆర్థిక సహాయం అందజేసి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీలత గంగాచారి, ఉపసర్పంచ్ బొమ్మెన రాజమ్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

పెగడపల్లి, ప్రభాతవార్త:



శ్రీ రామాంజనేయ రజక సహకార సంఘం నామాపూర్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఆర్ జి హాస్పిటల్ కరీంనగర్ ఆధ్వర్యంలో డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ హరిత రోగులకు పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో బిపి, షుగర్ ,గుండె పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రజితరమణాకర్, ఉప సర్పంచ్ విష్ణు, ఆలయ ఛైర్మెన్ వీరారెడ్డి, మాజీ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, నాయకులు సంతోష్, వెంకటరమణ, సంఘం అధ్యక్షులు రాగళ్ల కుమార్, సంఘ సభ్యులు జనార్ధన్, శ్రీకాంత్, కోండయ్య ఆలయ అర్చకులు, హాస్పిటల్ మేనేజ్మెంట్ ఏడవెల్లి రమేష్ , వీరాచారి తదితరులు పాల్గొన్నారు.

## *అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి*

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని సుద్దపెల్లి గ్రామానికి చెందిన నాయకులు తిరుమణి రమణారెడ్డి మల్యాల వరద కాలువలలో పడి మృతిచెందగా గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. రమణారెడ్డి అంతిమయాత్ర లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొని, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓరుగంటి రమణారావు, లోక మల్లారెడ్డి, ఉప్పులంచ లక్ష్మణ్, హరి చరణ్ రావు, తిరుమణి నరసింహారెడ్డి, నేరెళ్ల గంగాధర్, చిరంజీవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ క్రీడా సామాగ్రి అందజేత

గొల్లపల్లి మండలం, ప్రభాతవార్త:




గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించడంలో భాగంగా మండలంలోని రాఘవపట్నం గ్రామ సర్పంచ్ కాసారపు భవాని అరవింద్ గౌడ్ ఆదివారం వాలీబాల్ క్రీడాకారులకు క్రీడా సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా వాలీబాల్, నెట్, ఫ్లడ్‌లైట్లు వంటి క్రీడా సామాగ్రిని క్రీడాకారులకు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలలో రాణించాలని సూచించారు. రాబోయే రోజుల్లో మండల, జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబర్చి రాఘవపట్నం గ్రామానికి పథకాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి, చందోలి వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు మండల జగన్, తాజోద్దీన్, గంగాదేవిపల్లి సర్పంచ్ కోలకానీ జలంధర్, రాఘవపట్నం ఉపసర్పంచ్ సిరవేని రవి, వార్డు సభ్యులు తిరుపతి గౌడ్, గంగాధర్, మధు, శ్రీకాంత్ తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కరాటేలో స్వర్ణం సాధించిన దావు హర్తీక్

పెగడపల్లి, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన దావు హర్తీక్ అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటాడు. ఇటీవల హైదరాబాదులో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఘనత సాధించిన హర్థిక్ ను మద్దుల పల్లి సర్పంచ్ వెల్మ బలరాంరెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ హర్దిక్ చిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటి తన గ్రామానికి జిల్లాకు గర్వకారణంగా నిలిచాడని కొనియాడారు. హర్దిక్ భవిష్యత్తులో మరిన్ని గొప్ప విజయాలు సాధించాలని సర్పంచ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పెంట తిరుపతి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్తిరెడ్డి. వార్డు సభ్యులు గనవేని రాజేశం, దావు రవి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మండల గౌడ యువజన విభాగం కార్యవర్గం ఎన్నిక

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండల గౌడ యువజన విభాగం కార్యవర్గాన్ని ఆదివారం పెగడపల్లి లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రాజారాం పల్లి గ్రామానికి చెందిన నాగుల రాజశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఉయ్యాల రాజశేఖర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా బత్తిని చంద్రశేఖర్ గౌడ్, బోమ్మగొని జితేందర్ గౌడ్, బాలుసాని ప్రశాంత్ గౌడ్, రంగు ప్రభాకర్ గౌడ్, క్యాషియర్ గా గర్వంద సతీష్ గౌడ్, సంయుక్త కార్యదర్శి జాగిరి వెంకటరమణ గౌడ్, కార్యనిర్వాహ సభ్యులు తీగల వేణు గౌడ్, రంగు సాగర్ గౌడ్, గర్వందుల శేఖర్ గౌడ్, నేరెళ్ల మహేందర్ గౌడు, గర్వందుల రమేష్ గౌడ్, ముంజ మహిపాల్ గౌడ్, పూదరి మునీందర్ గౌడ్, నాగుల సాగర్ గౌడ్, కాసరపు గంగయ్య గౌడ్, ఉయ్యాల గణేష్ గౌడ్, భీమన్న గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, బిఆర్ఎస్ నాయకులు బాలసాని శ్రీనివాస్ గౌడ్ అభినందించారు.

## మేడారం వనదేవతలను దర్శించుకున్న టీఎన్ఎంవిఎస్ హైదరాబాద్ ఇంచార్జ్ బీరెల్లి రజిని కుమార్

కాటారం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి గాంచిన ములుగు జిల్లా మేడారం సమ్మక్కసారలమ్మ జాతరను ఆదివారం టీఎన్ఎంవిఎస్ హైదరాబాద్ ఇంచార్జ్ మరియు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బీరెల్లి రజిని కుమార్ దర్శించుకున్నారు. తన సహచర నాయకులు కాయిరీ రాజశేఖర్, డోంగిరి శేఖర్, మరియు టిల్లులతో కలిసి వచ్చిన ఆయన, వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

# ఆ నలుగురు కూతుళ్లే..

- నెల వ్యవధిలోనే తల్లిదండ్రులు గుండెపోటుతో మృతి
- సుద్దాలల్లో కలిసివేసే ఘటన
- ఇద్దరి మృతితో రోడ్డున పడ్డ నలుగురు కూతుళ్లు





**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**



ప్రతి మనిషి జీవితంలో ఆస్తులు, సంపద సంపాదించుకునే పనిలో తనకు కావలసిన నలుగురిని సంపాదించుకోవడంలో దూరమవుతున్నారు. అయితే ఆ తల్లిదండ్రులు మాత్రం ఆస్తులు, సంపదలు సంపాదించుకోకపోయినా బంగారం లాంటి నలుగురు కూతుర్లను కలిగి ఉన్నారు. ఆ తల్లిదండ్రులు నెల వ్యవధి రోజుల్లోనే గుండెపోటుతో మృతి చెందడంతో నలుగురు కూతుళ్ల రోడ్డున పడ్డారు. తల్లి అంతిమ సంవత్సరాలు చేసేందుకు వారి చేతిలో చిల్లిగవ్వ లేకున్నా, ఆ తల్లి పాడెను నలుగురు కూతుళ్ల మోసి దహన సంస్కారాలు చేసిన ఘటన చూపర్లను కంటతడి పెట్టించింది. ఈ ఘటన కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు,బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. సుద్దాల గ్రామానికి చెందిన ఎగదండి నర్సవ్వ (54) అనే మహిళ గుండెపోటుతో మృతి చెందింది. నరసవ్వ భర్త బాబు ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. నెల రోజుల క్రితం ఇంట్లో గుండెపోటుతో గుండెపోటుతో మృతి చెందగా ఆ కుటుంబం పెద్దదిక్కును కోల్పోయింది. భర్త మరణం తట్టుకోలేక నలుగురు కూతుళ్లను ఎలా పోషించాలని మనోవేదనతో నరసవ్వ నిత్యం పొంగిపోయేది. రోజువారీ కూలి చేసుకునేందుకు వ్యవసాయ పనులకు వెళ్లిన నరసవ్వకు శనివారం గుండెపోటు రాగా ఆస్పత్రికి తరలించే లోపే మృతి చెందింది. ఇప్పటికే తండ్రిని కోల్పోయిన ఆ కూతుర్లు పుట్టెడు దుఃఖంలో ఉండగా, కంటికి రెప్పల చూసుకోవలసిన తల్లిని సైతం ఆ దేవుడు దూరం చేయడంతో ఆ కూతుర్ల స్థితి వర్ణనాతీతం. ఆదివారం ఆ తల్లి అంతక్రియలు చేసేందుకు కూతుళ్ల మమత, స్వప్న, శ్వేత, సింధుజలు పాడే మోసిన తీరు చూపరులను కంటతడి పెట్టించింది. ఇలాంటి బాధ ఏకుటుంబానికి రా వద్దని పలువురు ఆవేదన వ్యక్తం. తల్లిదండ్రులు మాత్రం ఆస్తులు సంపాదించుకోకపోయినా ఆఖరి మజిలీలో పాడేమోసేందుకు బంగారం లాంటి నలుగురు కూతుర్లను కన్నారని స్థానికులు చర్చించుకున్నారు. ఆ బాదిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ కుంటేల్లి నాగరాజు, ఉప సర్పంచ్ సాయి, వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు.

# ఫెర్టిలైజర్ యాప్‌లతో రైతులకు తీవ్ర ఇబ్బందులు

- యూరియా కోసం రైతుల పడి గాపులు
- రైతులను ఎడిపిస్తే ప్రభుత్వాలు నిలబడవు
- ఓటీపీలు చెప్పలేక రైతుల అవస్థలు
- ఇదే అదును చూసి సైబర్ నేరగాళ్ల వేట
- ఇక కౌలు రైతులకు కష్ట కాలమే
- పాత పద్ధతిలో ఇస్తే రైతులకు మేలు జరుగుతుంది



**ముస్తాబాద్ ప్రభాత వార్త:**

యూరియా యాప్‌లతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యూరియా కష్టాలు అంతా ఇంతా కాదు డిజిటల్ అవగాహన లేక స్మార్ట్ ఫోన్ లోయూరియా బుక్ చేయాలంటే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రైతులకు సాధారణంగా వుండే చిన్న ఫోన్ లతో యూరియా బుక్ చేయాలంటే సాధ్యం కాని పని,ఇదంతా చేయాలంటే పెద్ద ఫోన్ వుండాలి.పెద్ద ఫోన్ వుండాలి,వున్న రైతుకు డిజిటల్ అవగాహన తప్పనిసరి వుండాలి.అన్నదాతకు ఇదంతా అవసరమా? ఆరుగాలం కష్టపడి పండిస్తేనే పంట చేతికి వస్తుంది.రైతు ఫోన్ కు వచ్చిన ఓటిపి చెప్పాలంటేనే సతమతమవుతాడు.అలాంటిది యూరియా బుక్ ఎలా చేస్తాడు?ఇదే అదును చూసి రైతుల వెంబడి సైబర్ నేరగాళ్ల వేట మొదలు అవుతుంది.వ్యవసాయం చేసే రైతులకు ఇదంతా అవసరమా?రైతులను ఏడిపిస్తే ప్రభుత్వాలు నిలబడవు అని రైతులు శాపనార్థాలు పెట్టుకుంటున్నారు.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రైతుల మీద తీసుకున్న నిర్ణయం సరైనది కాదనీ రైతుల గుసగుసలు వినిపిస్తున్నాయి.రాష్ట్ర రైతాంగానికి తీవ్ర ఇబ్బంది.యూరియా తప్పు తోవ పడుతుందంటే యూరియాను దళారుల చేతికి వెళ్లకుండా అరికట్టాలి,కానీ ఇలా రైతులను ఇబ్బంది పెడితే ఏమి వస్తుందంటున్నారు.ఎద్దు ఏడ్చిన యావుసం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడ్డట్టు చరిత్రలో లేదు, ఇదే బుకింగ్ యాప్ పద్ధతి అవలంబిస్తే సాధారణ రైతు దగ్గర ఇక నుండి స్మార్ట్ ఫోన్ వుండాలి,వున్న దాని ఆపరేటింగ్ తెలువాలి,ఆపరేటింగ్ తెలువపోతే నానా తిప్పలు,ఇబ్బందులు పడాల్సిందే రైతు యూరియాను బుక్ చేయాలంటే మండల వ్యవసాయ అధికారి రైతు ఆధార్ కార్డును పాస్ బుక్ కు లింక్ చేయాలి,లింక్ చేసేటప్పుడు మూడు సార్లు ఓటీపీ చెప్పాలి.దాని తరువాత రైతు ఫోన్ కు లింక్ అవుతుంది.దీని తర్వాత రైతుకు మరో ఘట్టం ఫెర్టిలైజర్ యాప్ లో యూరియా ను బుక్ చెయ్యడం ఇక్కడ కూడా రెండు సార్లు ఓటిపి చెప్పాలి.అప్పుడే యూరియా బుక్ అవుతుంది.దీని తర్వాత మరో 15 రోజుల వరకు బుక్ కాదు,ఇదంతా రైతులకు చాలా పెద్ద సమస్యే,కౌలు రైతులకు ఇక కష్ట కాలమే అని చెప్పవచ్చు.ఈ ఫెర్టిలైజర్ యాప్ వలన ఇప్పటికే చాలా మంది రైతులకు సరియైన యూరియా అందలేదు,పంటల దిగుబడి లేక ఈ సారి రైతుల హాత్మ హత్యలు చూసే అవకాశం ఉందని రైతాంగం భావిస్తున్నారు.దీని వలన ప్రభుత్వం కూలిపోయే ప్రమాదం ఎంతైనా ఉన్నదటున్నారు.దేశానికి అన్నం పెట్టే రైతుకే ప్రభుత్వాలు మోసం చేస్తాయి.యూరియా,రైతు భరోసా విషయములో అయినా,ఇప్పటివరకు రైతులకు వేస్తా అన్న రైతు భరోసా వేయలేదు.ఇకనైనా పాత పద్ధతిలోయూరియను అందిస్తే రైతులకు మేలు జరుగుతుందనీ అంటున్నారు.

## మ్యాడారం తండాలో సంత్ సేవాలాల్ బోగి బండార్

**సారంగాపూర్ ప్రభాత వార్త :**


మండలం లో మ్యాడారం తండాలోఆదివారం బంజారా ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287 జయంతి సందర్భంగా భోగి బండార్ అన్నదానం ఉత్సవాలు గ్రామ సర్పంచ్ భూక్య భారతి చిరంజీవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎడిఈ జవహర్ లాల్ నాయక్ ఉప సర్పంచ్ గుగులోతు కిషన్, పంచాయతీ కార్యదర్శి రవి తండా నాయకుల బంజారా యూత్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# వీధి రాత్రింతే.. వీధి దీపాలు వెలగవంతే

- వీధిదీపాల సమస్యలతో నగరవాసుల ఆవేదన
- చీకట్లో మగ్గిన కూడలి..
- వెలిగించిన మేయర్ చొరవ

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**



నగరపాలక సంస్థ పరిధిలో వీధిదీపాల నిర్వహణలో లోపాలు బయటపడుతున్నాయి. పలుచోట్ల వీధిదీపాలు వెలగకపోవడం, హై మాస్ట్‌లకు విద్యుత్ కనెక్షన్లు లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా గోదావరిఖని ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రి ప్రవేశద్వారం ఎదురుగా ఉన్న నాలుగు రోడ్ల కూడలి రాత్రివేళల్లో అంధకారంలో మగ్గడం ప్రమాదాలకు దారి తీసింది.ప్రధాన రహదారిగా ఉండే ఈ కూడలి ద్వారా రోజూ వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వచ్చే రోగులు, అంబులెన్సులు, వారి కుటుంబ సభ్యులు చీకట్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో హైమాస్ట్ లైట్ ఏర్పాటు చేసినప్పటికీ విద్యుత్ సరఫరా కనెక్షన్ లేకపోవడంతో అది నెలల తరబడి వెలగలేదు. ఎన్‌పీడీసీఎల్ లైన్ సమీపంలో లేకపోవడం జాప్యానికి కారణమని అధికారులు పేర్కొన్నారు.ఈ సమస్యపై స్పందించిన రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి చొరవ తీసుకున్నారు. ఎన్‌పీడీసీఎల్ అధికారులతో మాట్లాడి వెంటనే విద్యుత్ కనెక్షన్ కల్పించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రికి సరఫరా అయ్యే లైన్ నుంచే కనెక్షన్ ఇవ్వాలని సూచించడంతో అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు. దీంతో ఆదివారం నుంచి హైమాస్ట్ లైట్ వెలిగిపోగా, ఆ ప్రాంతంలో అంధకారం తొలగి వాహనదారులు, రోగులకు ఊరట లభించింది.అయితే నగరంలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఇలాంటి సమస్యలు కొనసాగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు కాలనీల్లో వీధిదీపాలు పనిచేయకపోవడం, పాడైన బల్బులు మార్పిడి చేయడంలో ఆలస్యం, నిర్వహణలో నిరక్ష్యం కారణంగా రాత్రివేళల్లో భద్రత సమస్యగా మారింది. చీకటి కారణంగా చోరీలు, అనుకోని ప్రమాదాలు, మహిళలు, వృద్ధులు బయటకు వెళ్లడంలో భయాందోళనలు పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.నగర విస్తరణకు అనుగుణంగా లైటింగ్ వ్యవస్థను ఆధునీకరించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. ఎల్ఈడి దీపాల వినియోగాన్ని పెంచడం, హైమాస్ట్‌లకు నిరంతర విద్యుత్ సరఫరా, ప్రత్యేక నిర్వహణ బృందాల ఏర్పాటు వంటి చర్యలు చేపట్టాలని అభిప్రాయపడుతున్నారు. ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించే విధంగా మానిటరింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని కోరుతున్నారు.గోదావరిఖని ఆసుపత్రి కూడలిలో హైమాస్ట్ వెలగడం ప్రజలకు తక్షణ ఉపశమనం కలిగించినా, నగరవ్యాప్తంగా వీధిదీపాల సమస్యకు సమగ్ర పరిష్కారం అవసరమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. "ఒక్కో చోట చీకటి తొలగించడమే కాకుండా, నగరం మొత్తం వెలిగేలా చర్యలు తీసుకుంటేనే భద్రత, సౌకర్యం కలుగుతాయి" అని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## నూతన వధు వరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల పట్టణంలోని బండారు గార్డెన్ లో నిర్వహించిన వివాహ మహోత్సవంలో ప్రముఖులు పాల్గొని పెళ్లిళ్ల నేటి తరానికి ఆదర్శంగా నిలవాలని వివాహ మహోత్సవంలో ప్రముఖులు పాల్గొని నూతన వధువులను ఆశీర్వదించారు. జగిత్యాల పట్టణంలోని బండారి గార్డెన్స్‌లో నేతాజీ ఒకేషనల్ కాలేజీ కరెస్పాండెంట్ సింగం భాస్కర్ కూతురు ఐశ్వర్య సాయిప్రశాంత్ వివాహ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. వేదమంత్రాల నడుమ సాంప్రదాయబద్ధంగా జరిగిన ఈ శుభవేళకు ఎమ్మెల్సీ ఎల్. రమణ, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్, బిజెపి నేత భోగ శ్రావణి ప్రముఖులు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.

